సూర్య
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 26 ఫిబ్రవరి 2024 | పేజీలు 11

# ఘనంగా ఏటి గంగమ్మ తిరునాళ్లు





**ఉరవకొండ, మేజర్ న్యూస్ :**

మాఘమాసం మూడవ ఆదివారాన్ని పురస్కరించుకొని వేలాదిగా భక్తులు పెన్నా నదిలో పుణ్యస్నానాలు ఆచరించి తరించారు. మండల పరిధిలోని పెన్నోహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ సమీపాన పెన్నా నదిలో ఆదివారం ఏటి గంగమ్మ తిరునాళ్లు ఘనంగా నిర్వహించారు. ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకాలాచార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యుల ఆధ్వర్యంలో పెన్నా నది ఒడ్డున సత్యనారాయణ స్వామి కి ప్రత్యేక పూజలు జరిపారు. పెన్నా నది ఒడ్డున కొలువైన ఏటి గంగమ్మ అమ్మవారికి ఆలయ నిర్వాహకులు ఉదయాన్నే ప్రత్యేకంగా అలంకరించి కొలువు తీర్చారు. అనంతరం ఆల యం నుంచి విశేషంగా తరలివచ్చిన భక్తజనంతో అక్కడే ఉన్న సత్యనారాయణ స్వామి కట్టవరపు భాజా భజంత్రీల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుంచి యధా స్థానానికి చేర్చారు. మాఘ మాసం సందర్భంగా జిల్లావ్యాప్తంగా భక్తులు పెన్నా నదికి

మిగతా 2లో

## వైసీపీ ప్రభుత్వంలో ప్రజా ప్రతినిధులు

# అప్పుల పాలయ్యారు



**ఆ పార్టీ కోసం కష్టపడిన వారంతా రోడ్డు మీదకు వచ్చారు**

**తెలుగుదేశం పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం**

**రైతులకు ఏ మంచి చేయాలన్నా అది ఒక చంద్రబాబు మాత్రమే చేయాలి**

**బాబు సూపర్ సిక్స్ కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత**

**అనంతపురం రూరల్ లో వైసీపీకి భారీ షాక్... సర్పంచ్ టిడిపిలో చేరిక**



**అనంతపురం, మేజర్ న్యూస్**

వైసీపీ ప్రభుత్వంలో సర్పంచ్ నుంచి ఎంపీటీసీలు, జడ్పిటిసిల వరకు అంతా అప్పుల పాలయ్యారని.. ఆ పార్టీని నమ్ముకున్న నాయకులంతా రోడ్డు మీదకు వచ్చారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. బాబు సూపర్ సిక్స్ కార్యక్రమంలో భాగంగా ఆమె అనంతపురం రూరల్ పరిధిలోని మన్నీల గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆమెకు ఘన స్వాగతం పలికారు. భారీ ఊరేగింపుగా గ్రామంలోకి ఆహ్వానించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మండల సర్పంచ్ అల్లు త్రిలోక్ నాయుడు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరారు. ఆయనతో పాటు మరో 11 కుటుంబాల వారు కూడా వైసిపి కి గుడ్ బై చెప్పారు. మాజీ మంత్రి పరిటాల సునీత సమక్షంలో వారు పార్టీలో చేరారు. వీరిందరికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన నాయకులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం లో గ్రామంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేయలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదైనా పని చేయాలంటే ఎమ్మెల్యే చుట్టూ తిరగాల్సిన పరిస్థితి

మిగతా 04

## నో మనీ నో వర్క్...

- ఎంతటి వారైనా చెయ్యి తడపాల్సిందే
- ఉన్నత "అధికార పాలకుల" పేరు చెప్పి దర్జాగా దందా
- దర్యాప్తు నిఘా నేత్రాలకు ముసుగు?

# ట్రెజరీలో.. ఆ ముగ్గురు టెర్రర్!!



- లబోదిబోమంటున్న ఉద్యోగ బాధితులు
- ఆ కొందరి కారణంగా శాఖకే చెడ్డ పేరంటూ నిజాయితీ ఉద్యోగుల ఆవేదన

**ప్రభుత్వ శాఖల్లో ఖజానా శాఖ అత్యంత కీలకం. ఎన్ని శాఖల ఉద్యోగులైనా సరే నెల జీతం కోసం ఈ శాఖకు రావాల్సిందే. అంతటి శాఖ ప్రభుత్వ ఉద్యోగులకు వారధిగా నిలిచి చేతనైనంత సహాయం చేయాల్సి ఉండగా ఆ శాఖలోని కొందరు నో మనీ నో వర్క్ అనేలా వ్యవహరిస్తూ ట్రెజరీ పేరు చెబితేనే ఆ శాఖలోని ఆ ముగ్గురు టెర్రర్‌గా మారి ఎందరో ఉద్యోగులకు మనోవేదన కలిగిస్తున్నారు. ఎంతటి వారైనా వీరికి చేయి తడపాల్సిందేనని, ఆ అక్రమ వసూళ్లలోనూ బహిరంగంగా ఉన్నత అధికార పాలకుల పేరు చెప్పి దర్జాగా దందాకు పాల్పడుతూ ఉండడం ఇక్కడి విశేషం..**

**మేజర్ న్యూస్ కు అందిన సమాచారం మేరకు మరిన్ని వివరాలను పరిశీలిస్తే...**

**అనంతపురం మేజర్ న్యూస్ :**

నో మనీ- నో వర్క్ అవును ఆ కార్యాలయం కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలోనే ఉంటుంది. కానీ దీనికి నిత్యం పర్యవేక్షణ కూడా కలెక్టరే చేస్తుంది. అయినప్పటికీ ఈ కార్యాలయంలో ప్రతి పనికి ఓ రేటు ఫిక్స్ చేశారు. ప్రతి ఫైలు ఆ ముగ్గరి కనుసన్నల్లో ముందుకు సాగుతుంది. వారికి ఆమ్యామ్యాలు అందిస్తేనే ఫైలు ముందుకు కదులుతుంది తప్ప లేకుంటే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా నిలిచిపోతుంది. దేశ కోసం వీర మరణం పొందిన సైనికులైన ఇవ్వాల్సిందే.. ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు పూర్తిచేసి పదవీ విరమణ పొందిన ఎలాంటి వీరమరణం పొందిన కూడా వారికి ఎలాంటి తారతమ్యం లేదు. కేవలం డబ్బే వారి పరమావధి. ఎంత పెద్ద పని అయినా దానికి ఒక రేటును

మిగతా 4లో



## ఘనంగా ముగిసిన బుదిగుమ్మ శ్రీ హనుమంతరాయ స్వామి

# తిరునాళ్లు

### అధిక సంఖ్యలో మొక్కులు తీర్చుకున్న భక్తులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బూదిగుమ్మలో శ్రీ హనుమంతరాయ స్వామి తిరునాళ్లలో భాగంగా శ్రీ శోభకృత్ నామ సంవత్సరం మాఘ శుద్ధ చతుర్దశి ఆదివారం శ్రీ హనుమంతరాయ స్వామి మూడు రోజుల తిరునాళ్లు ఘనంగా ముగిసాయి. అందులో భాగంగా ఆదివారం ఉదయం ప్రాతః కాల పూజ, శ్రీవారికి అభిషేకములు దర్శనము, నివేదన తీర్థ ప్రసాదాలు వినియోగించారు. ఉదయం నుంచే పెన్నా నదిలో భక్తులు మంగళ స్నానాధులు చేసి అశ్వర్థ నారాయణ కట్ట దర్శనం చేసుకుని అనంతరం శ్రీ హనుమంతరాయ స్వామి దర్శనం చేసుకున్నారు. వచ్చిన భక్తులకు కుమ్మతి త్రిలోకరెడ్డి మరియు జీమానింటి కేశవరెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు దర్శనం చేసుకున్న అనంతరం ఆలయ ప్రణాంగంలో ఏర్పాటు చేసిన గాజుల అంగళ్ల, చెరుకు అంగళ్ళ తినుబండరాల దుకాణాల్లో భక్తులు కొనుగోళ్లతో ఆలయ ప్రణంగమంతా కిటకిటలాడింది. ఈ తిరునాళ్ళలో చుట్టుపక్క గ్రామాల నుంచికాక కర్ణాటక రాష్ట్రం నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి తొమ్మిది గంటలకు రామసాగరం

మిగతా 03




## నిరక్షరాస్యత పై ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సర్వే

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ యన్ యస్ యస్ యూనిట్ -1 ప్రత్యేక శిబిరం మూడవ రోజు ఆకతోటపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నిరుధ్యోగం , నిరక్షరాస్యత పై సర్వే చేశారు. ఫార్మసీ వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి వారి జాబితాని ప్రశ్నించి తెలుసుకొని రాసుకున్నారు. ఓటరు జాబితాని కూడ నవీకరణం చేసారు. ఇందులో ప్రోగ్రామ్ ఆఫీసర్ పి.సత్య సౌమ్య ఓటరు జాబితా, నిరుద్యోగం నిరక్షరాస్యత వాటిపై సర్వే చేసినట్లు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరించిన బిజెపి నాయకులు



**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం గ్రామంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా చేపట్టిన బస్తి సంపర్క అభియాన్ రచ్చబండ కార్యక్రమం నిర్వహించి మన ప్రధానమంత్రి నరేంద్ర మోడి చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలను ఎస్సీలకు సబ్ ప్లాను ఎస్సీ కాలనీలో నీటి వసతి రోడ్ల నిర్మాణం, ఉచిత బియ్యం, ఇళ్ళ నిర్మాణం వంటి కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం చేపట్టిందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నీరుగంటి వేణుగోపాల్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మహాదేవ, సీనియర్ నాయకులు గంగాధరప్ప, మోహన్, ప్రధాన కార్యదర్శిలు పవన్, తిప్పేస్వామి రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో 'శ్రీ సత్యసాయి వత్రం'



**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం శ్రీ సత్య సాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఆదివారం పెన్నా నది ఒడ్డున ఉన్న శ్రీ సత్య సాయి మందిరము నందు శ్రీ సత్య సాయి వ్రతం జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి బాలవికాస్ పిల్లలు, సాయి సేవా సమితి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహా ప్రసాదము వితరణ జరిగినది.

## మా మద్దతు సవితమ్మకే..



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గంలో ఆదివారం పెనుకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ టికెట్ సవితమ్మకు కేటాయించినందున కురుబ కులస్తులు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి కురుబ కులస్తులందరూ సవితమ్మకే మా మద్దతు ఆమె వేన్నంటి నడుస్తూ ఆమె గెలుపు కోసం 50 వేల మెజార్టీతో గెలిపించుకునే అవకాశం మాకు వచ్చినందున తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబునాయుడు, నారా లోకేష్ బాబుకి, పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ సవితమ్మ ను కురుబ కులస్తులందరూ బలపరుస్తూ ఆమెకు అండగా నిలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ఆవిర్భావం నుంచి కురబా కులస్తులు తెలుగుదేశం పార్టీని బలపరుస్తున్నారు, అదే ఆనవాయితిని కొనసాగిస్తామని వారు తెలిపారు.

## రైలులో నుంచి పడి వ్యక్తికి గాయాలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం రైల్వేస్టేషన్లో ప్రమాదవశాత్తు రైలులో నుంచి పడి కర్ణాటక కు చెందిన రాజు అనే వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. కర్ణాటక రాష్ట్రానికి చెందిన రాజు బెంగళూరు నుంచి రాయచూర్ రైలులో వెళ్తుండగా అనంతపురం రైల్వేస్టేషన్లో ప్రమాదవశాత్తు ప్లాట్ఫారం పై పడిపోవడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన అతనిని రైల్వే పోలీసులు అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్య చికిత్సల కోసం బెంగళూరుకు వారి కుటుంబ సభ్యులు తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## ఘనంగా అవతార్ మెహర్ బాబా జన్మదిన మహొత్సవ వేడుకలు

### - కార్యదర్శి సుజాత

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని పెనుజూరు కాలనీ శివానగర్ లో గల అవతార్ మెహర్ బాబా ధర్మవరం సెంటర్లో మెహర్ బాబా 130వ జన్మదిన వేడుకలు మెహర్ బాబా సెంటర్ కార్యదర్శి పెనుజూరు రమేష్ సుజాత ఆధ్వర్యంలో బాబా ప్రేమికుల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకలు ఉదయం నాలుగున్నర నుండి మధ్యాహ్నం వరకు వివిధ కార్యక్రమాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత 14మంది చిన్నారుల చేత మెహర్ బాబా కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. తొలుత పతాక ఆవిష్కరణను రమేష్ సుజాత ఆవిష్కరించారు. అనంతరం కార్యదర్శి సుజాత తో పాటు ఉపన్యాసకులు అంబటి సతీష్ మాట్లాడుతూ ప్రతి మానవుడు సేవా భావాన్ని అలవర్చుకోవాలని, తోటి వారిని ప్రేమించి కష్టాల సమయంలో ఆదుకోవాలని తెలిపారు. అదేవిధంగా మెహర్ బాబా తెలిపిన ప్రకారం అసత్యపు ఆత్మల మరణ దినమునకు మీ నిజమైన ఆత్మలు నాలో జన్మించుటకు నేను మిమ్మల్ని ఆశీర్వదించుచున్నానని తెలిపారు. భగవంతుని కోరుకోవ టము లేక మీ ఆత్మలను



కోరుకోవటం మీ మీదనే ఆధారపడి ఉన్నదని తెలిపారు. వికసించుటమో, వాడిపోవ టమో ఎవరి ఇష్టము వారిది అని, ఎన్నుకొనుట అనేది ఎప్పుడు జరుగుతూనే ఉంటుందని తెలిపారు. అనంతరం గేమ్స్, మ్యూజికల్ చైర్స్, క్విజ్ నిర్వహించారు. విజేతలకు బాబా ప్రేమికుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అదేవిధంగా పట్టణంలోని మూడు హాస్టల్లో బాల బాలికలకు అందరికీ లడ్డు, పెన్ను, బాబా ఫోటో, నోర్సులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. బాబా ప్రేమికులచే భజన సంకీర్తన పాటలను నిర్వహణ అందరినీ ఆకట్టుకుంది. అదేవిధంగా జన్మదిన వేడుకల్లో భాగంగా ఉచిత వైద్య శిబిరమును కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహన జరిగింది. ఈ శిబిరంలో 105మందికి వైద్యుల చేత వైద్య చికిత్సలు అందించి, ఉచితంగా మందులను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు మోహన్ దాస్, శశిధర్, గిర్రాజు అరవింద్, సురేష్, జయప్రకాష్, అన్నం రమేష్, డీకే. మనోహర్‌లతో పాటు వందల సంఖ్యలో బాబా ప్రేమికులు పాల్గొన్నారు.

### మెలుకువలు, నైపుణ్యాలతోనే

## చదువులో విద్యార్థుల రాణింపు

### ప్రైవేట్ పాఠశాలల శిక్షణ కార్యక్రమంలో వక్తలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:**

నర్సరీ నుండి ఐదవ తరగతి విద్యార్థుల వరకు చదువులో మెలుకువలు, నైపుణ్యాలు నేర్పించడం ద్వారానే విద్యార్థులు చదువులో బాగా రాణిస్తారని వక్తలు తెలిపారు. అపుస్మా ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక శ్రీ7 కన్వెన్షన్ హాల్లో ప్రైవేటు పాఠశాలల్లోని ప్రీ ప్రైమరీ ప్రైమరీ టీచర్లకు ఒకరోజు టీచర్స్ ఎన్రిచ్మెంట్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా దాదాపు 1600 మంది టీచర్లు పాల్గొన్నారు. విశాఖపట్నం కు చెందిన స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ డైరెక్టర్ శ్రీరామ నాయుడు, ఆయన సతీమణి వాణిశ్రీ లు అవగాహన కల్పించారు. సందర్భంగా శ్రీ రాము నాయుడు మాట్లాడుతూ నర్సరీ నుండి ఐదవ తరగతి పిల్లలకు ఎలాంటి మెళకువలు నేర్పించగలిగితే.అనతి కాలంలోనే సులువంగా రాయడం చదవడం వంటి నైపుణ్యం అబ్బుతుంది అనే అంశాలను టీచర్లకు వివరించారు..తరగతి గదిలో పిల్లలను యావరేజ్ అబౌయావరేజ్ వంటి పదాలతో విడదీసి చదువు భోదించడం మంచి టీచర్లు చేసే పనికాదని ఉధ్బోదించారు..ఇలాంటి నైపుణ్యాలను పాఠశాలలో ఏ ఏ తరగతులకు ఎలాంటి శిక్షణ ఇస్తే చదువులో రాణించగలరు అనే విషయాన్ని క్షుణ్ణంగా తెలిపారు. వాణిశ్రీ నర్సరీ



నుండే పిల్లలకు ఆంగ్ల భోదన ఎలా చేయవచ్చో ప్రయోగాత్మకంగా టీచర్లతో చేయించి నిరూపించగలమనే మెళకువలను పాల్గొన్న వారిలో నింపారు..గణితం తెలుగు సబ్జెక్టులో కూడా అక్షరాలను అంకెలను సులువు పద్ధతిలో నేర్పించగల శిక్షణను అందించారు.. కార్యక్రమం ఉదయం 9 గంటలక మొదలై సాయంత్రం 5గంటల వరకు కొనసాగింది. జిల్లాలోని అన్ని ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొని వారుకూడా వారి పాఠశాలలకు అణుగుణమైన శిక్షణను తీసుకోవడం పట్ల శిక్షకులు ఆనందం వ్యక్తం చేసారు. తరహాలో ప్రతి ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులపట్ల అత్యంత పట్టుదలతో ఇలాంటి మెళకువలను పాటిస్తే కార్పొరేట్ పాఠశాలలకు గట్టిపోటీగా నిలవగలమనే ఆశాభావాన్ని ఆత్మస్థైర్యాన్ని నింపుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షకార్యదర్శులు పుల్లారెడ్డి, చంద్ర , ఇక్బాల్, రామిరెడ్డి, సుబ్బారెడ్డి, నాయిడు , నాగరాజు , శ్రీనాథ్, రవిశంకర్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో క్రిటికల్ హెల్త్ కేర్ శంకుస్థాపన

**హిందూపురం మేజర్ న్యూస్:** హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన క్రిటికల్ హెల్త్ కేర్ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, పెనుగొండ సబ్ కలెక్టర్ విశ్వరూప్ భరత్, డిఎం అండ్ హెచ్ వో కృష్ణారెడ్డి స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ ఇంద్రజ తదితరులు హాజరైనారు, ఆయుష్మాన్ భారత్, వికసిత్ భారత్ కింద హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో 23 కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్న 50 పడకల సామర్థ్యం గల క్రిటికల్ హెల్త్ కేర్ యూనిట్ నిర్మాణానికి గుజరాత్ రాజ్ కోట్ నుండి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ ద్వారాశంకుస్థాపన చేశారు, స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, సబ్ కలెక్టర్ విశ్వరూప్ భరత్ తో మున్సిపల్ చైర్ పర్సన్ ఇంద్రజ కలిసి క్రిటికల్ హెల్త్ కేర్ శిలాఫలాకాన్ని ఆవిష్కరించారు, హిందూపూర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి నూతనంగా క్రిటికల్ హెల్త్ కేర్ యూనిట్ రావడం చాలా హర్షించదగ్గ విషయమని ఇందుకు సహాయ సహకారాలు అందించిన ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి సీఎం జగన్మోహన్ రెడ్డికి మున్సిపల్ చైర్ పర్సన్ ఇంద్రజ కృతజ్ఞతలు తెలిపారు హిందూపురం ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని క్రిటికల్ హెల్త్ కేర్ ఏర్పాటు చేస్తున్నడం చాలా సంతోషమని ఈ అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.



## ఘనంగా ఏటి గంగమ్మ తిరునాళ్ళు

మొదటి పేజీ తరువాయి

తరలివచ్చి పుణ్య స్నానాలు ఆచరించి ఏటి గంగమ్మ అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. శాసనమండలి సభ్యులు వై శివరామిరెడ్డి తనయుడు యువనేత వై భీమిరెడ్డి ఆదేశాల మేరకు వైకాపా నాయకులు ఆకుకూర నాగరాజు, ఆయన సతీమణి వార్డు సభ్యురాలు వనజ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన వితరణ కావించారు. పుణ్యక్షేత్రాలు ఆచరించడానికి తరలివచ్చిన వెయ్యి మంది భక్త జనానికి అన్నదాన వసతి ఏర్పాటు చేయడంపై భక్తులు హర్షం వ్యక్తం చేశారు.



## గ్రూప్-2 స్క్రీనింగ్ పరీక్షా కేంద్రాలలో పరీక్షల నిర్వహణను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం, పరిసర ప్రాంతాల్లోని కళాశాలల్లో ఈరోజు జరిగిన గ్రూప్-2 స్క్రీనింగ్ పరీక్షల నిర్వహణను జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పరిశీలించారు. స్థానిక ఎస్ ఎస్ బి ఎన్ కళాశాల, ఆర్ట్స్ కళాశాల, సెయింట్ ఆన్స్ కళాశాలలో జరుగుతున్న గ్రూప్ - 2 పరీక్షల తీరును పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద నిర్వహిస్తున్న పోలీసు బందోబస్తును సమీక్షించారు. జిల్లా ఎస్పీతో పాటు ఆయా పోలీసు అధికారులు వెళ్లారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పయ్యావుల శ్రీనివాసులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక కామిరెడ్డివారి స్వగృహం నందు ఆదివారం కామిరెడ్డి శ్రీదేవి, కామిరెడ్డి శివారెడ్డి కుమారుడైన నవీన్ కుమార్ రెడ్డి, స్నేహలత రెడ్డి పెళ్లి ఆదివారం వైభవంగా నిర్వహించారు ఈ పెళ్లికి ఉరవకొండ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ సోదరుడు పయ్యావుల శ్రీనివాసులు మరియు మండల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం నూతన వధూవరులకు పయ్యావుల శ్రీనివాసులు శుభాకాంక్షలు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే విశ్వ పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు

### ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పాలు పంపిణీ చేసిన నేతలు

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వరరెడ్డి 64 వ పుట్టినరోజు సందర్భంగా ఉరవకొండ లో వైస్సార్సీపీ శ్రేణులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం రోగులకు పాలు బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ ప్రియతమ నాయకులు విశ్వేశ్వరరెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత, జెడ్పిటిసి పార్వతమ్మ, మాజీ ఎంపీపీ చంద్రమ్మ, జికే సుబ్బలక్ష్మి, సచివాలయ కన్వీనర్ నిర్మలా నాయక్, వార్డు సభ్యులు ఓబులమ్మ, వాసు, శర్మస్, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జిఎంఎస్ మీరం బాషా, పిఏసీఎస్ చైర్మన్ వడ్ల షేక్షావలి, నేతలు బసవరాజు, ఆసిఫ్, మిడతలు చంద్రమౌళి, చంగల మహేష్, ఎంసి నాగభూషణం, వడ్ల సలీమ్, పామిడి నూర్, అన్వర్, తాజు, ఆటో సీనా, యూసుఫ్, పచ్చి రవి, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.



## శివ స్వాములకు భోజన సదుపాయం ఏర్పాటు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గంలో శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనార్థం పాదయాత్రగా వెళుతున్నటువంటి శివ స్వాములకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెంకట శివుడు యాదవ్ మరియు గుంతకల్లు పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్ పాత కొత్తచెరువు దర్గా సమీప నందు శివ స్వాములకు భోజన సదుపాయం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంతకల్లు మండలం తెలుగుదేశం నాయకులు మరియు శివ స్వాములు పాల్గొనడం జరిగింది.

## కళ్యాణదుర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా సురేంద్రబాబు ఎంపిక

### బాణసంచా పేలుస్తూ సంబరాలు జరుపుకున్న పార్టీ నాయకులు, అభిమానులు

కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ శాసనసభ అభ్యర్థిగా సురేంద్రబాబు ఎంపిక కావడం పట్ల పట్టణంలో బాణసంచా పేలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో అనూహ్యంగా ఏర్పడిన రాజకీయ పరిణామాల పట్ల నియోజకవర్గ ప్రజలు గందరగోళానికి గురైనప్పటికీ ఎట్టకేలకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అధిష్టానం ఆదేశాల మేరకు తెలుగుదేశం అభ్యర్థిగా ప్రముఖ కాంట్రాక్టర్ అమలినేని సురేంద్రబాబును ఎంపిక చేయడం పట్ల స్వాగతిస్తున్నామని పలువురు పార్టీ అభిమానులు శ్రేయోభిలాషులు ఈ సందర్భంగా తెలియజేస్తూ పార్టీ నియమ నిబంధనల కోసం అధిష్టానం ఆదేశిస్తే ఎవరికైనా పార్టీ పరంగా సానుకూలంగా స్పందిస్తూ కష్టపడి పని చేస్తామని తెలుగుదేశం పార్టీ శ్రేయోభిలాషులు అదేవిధంగా పార్టీ విధేయులు తెలియజేస్తున్నారు. ఏ తరుణంలో తెలుగుదేశం పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు కళ్యాణదుర్గం టిడిపిని అమలైన సురేంద్రబాబును గెలిపించుకుందామని పార్టీ అధిష్టానం మేరకు మనమంతా సమిష్టిగా కృషి చేస్తూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి అమలు నేను సురేంద్రబాబును గెలిపించుకొని తీరుతామన్నారు.



## కుటుంబ సమస్యలతో యువకుడు ఆత్మహత్య



కుందుర్పి, మేజర్ న్యూస్ : కుటుంబ సమస్యలతో కుందుర్పి గ్రామానికి చెందిన బోయమంజునాథ్ (33) తన ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం కుందుర్పిలో చోటు చేసుకుంది. కుందుర్పి గ్రామానికి చెందిన బోయ నారాయణప్ప కుమారుడు మంజునాథ్ గత కొద్దికాలంగా ఆరోగ్య పరిస్థితి బాగోలేకపోవడంతో తనకు పెళ్లి కాలేదన్నా సమస్యతో బాధపడుతుండేవాడని, ఇంట్లో ఎవరులేని సమయంలో ఫ్యానుకు చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న స్థానిక పోలీసులు శవాన్ని పోస్టుమార్ట్ నిమిత్తం కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై వెంకటస్వామి, హెడ్ కానిస్టేబుల్ ఆక్కులను తెలిపారు.

## అధికార పార్టీ నాయకుల తొత్తులుగా వాలంటీర్లు

### జనసేన రాయలసీమ రీజినల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:

అధికార పార్టీ నాయకుల తొత్తులుగా వాలంటీర్లు పంచెస్ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో–ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత ధ్వజమెత్తారు. ఆదివారం ఆమె మహిళలతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా 37వ రోజు 11వ డివిజన్ అంబవరపు వీధిలో పర్యటించి స్థానిక మహిళలతో మమేకమై డివిజన్ సమస్యలు తెలుసుకొని వాటిపై ఈవిధంగా స్పందించారు...వాలంటరీ వ్యవస్తను అడ్డంపెట్టుకొని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి చేయిస్తున్న అక్రమాలు అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో అనంతం ఉన్నాయని సుప్రీంకోర్టు నిబంధనలకు విరుద్ధంగా ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని వాలంటరీలు నియోజక వర్గంలోని ప్రతిపక్ష,న్యూట్రల్ ఓటర్లను టార్గెట్ గా చేసుకొని అక్రమాలకు పాల్పడుతూ వారిని ఓటరు జాబితా నుంచి తొలగించే ప్రయత్నం చేస్తున్నారని ప్రజల సొమ్ము జీతంగా తీసుకుంటూ వాలంటీర్లు అధికార పార్టీ నేతలకు తొత్తులు లాగా వైసీపీ కార్యకర్తల వ్యవహరిస్తున్నారని వీరి ఆగడాలు అరికట్టాలంటే అనంతపురం అర్బన్ నియోజక వర్గంలో వైకాపాని మట్టి కరిపించి జనసేన టీడీపీలకు పట్టం కట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శులు రోళ్ళ భాస్కర్,పెండ్యాల చక్రపాణి,వీర మహిళలు శాంతమ్మ, లలితమ్మ, కృష్ణవేణి, రమణమ్మ, రాణి, తిలోతమ్మ, నాయకులు వినోద్, ధనుష్, సల్మాన్, కేశవ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ జెఏసి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాం

### ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి నరసింహులు




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:

ఉపాధ్యాయుల, ఉద్యోగ,కార్మిక, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ఏపీ జెఏసి ఈనెల 27న చలో విజయవాడ కార్యక్రమం ను వాయిదా వేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి నరసింహులు పేర్కొన్నారు. ఏపీటీఎఫ్ అనంతపురం జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం ఆదివారం స్థానిక ఉపాధ్యాయ భవన్లో జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బినరసింహులు మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగ కార్మికుల సమస్యల్ని పరిష్కరించడానికి జేఏసీ ఒక నిర్దిష్టమైన అజెండా, చిత్తశుద్ధి లేకుండా ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కేవలం... ఉపాధ్యాయ ఉద్యోగ వర్గాలతో ఇప్పటికే రెండు సార్లు జరిపిన చర్చలు ..."వృథా ప్రయాసగా అయ్యాయని తెలిపారు. పిఆర్సి కమిటీ వేసి 7నెలలు కాలయాపన చేసి ఎన్నికల ముందు కమిటీ సభ్యులు నియామకం కేవలం "ఎన్నికల స్టంట్"గా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఏమాత్రం కార్యాచరణ తీసుకోకుండా... వాగ్దానాలు అమలుకు చిత్తశుద్ధి లేదని ... చర్చలు సమావేశాలు బుకాయింపు చర్యలుగా ఆయన తెలిపారు.జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ సిరాజుద్దీన్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం వైఖరి మారాలని ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మికులతో , జేఏసీ నాయకులతో నిర్దిష్ట హామీ లేకుండా జె.ఎ.సి ఉద్యమాన్ని వాయిదా వేయాలని చూస్తే సహించేది లేదని, తక్షణమే 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించి విడుదల చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ ఉపాధ్యక్షులు సతీష్ జిల్లా నాయకులు ఎస్ .రామకృష్ణ జీవో కమిటీ కన్వెనర్ బాలా రామ్మోహన్ అకడమిక్ కమిటీ కన్వీనర్ పి రవి కుమార్ , ఆడిట్ కమిటీ కన్వీనర్ కోటి గారి వన్నప్ప డి పుల్లయ్య సర్దార్ వలి చిదంబరయ్య శ్రీనివాసులు రామ్మోహన్ తిప్పేస్వామి సూర్యనారాయణ ఈశ్వరయ్య చిదంబరయ్య హిమగిరి వరప్రసాద్ రామాంజనేయులు బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.



## కనేకల్లులో బిజెపి ప్రజా పోరుబాట

కనేకల్లు, మేజర్ న్యూస్ : రెండవ విడత ప్రజా పోరు సందర్భంగా కణేకల్ మండలం లో గినిగెరా, గోనెహాల్ క్రాస్, గోనెహాల్, ఎస్ ఆర్ ఎన్ క్యాంపు, బెనికల్, బ్రహ్మసముద్రం, 43 ఉడేగోళం, మాల్యం గ్రామాలలో ప్రజా పోరుబాట ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాలు నూటికి 80 శాతం బిజెపి పార్టీ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలను రాష్ట్ర ప్రభుత్వం మా పథకాలుగా చెప్పుకుంటూ పబ్బం గడుపుకుంటున్నారు అన్నారు. రాష్ట్రంలో బిజెపి పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త నాయకులు సైనికులుగా పనిచేయాలి అన్నారు. ప్రతి ఇంటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేయునన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సంధిరెడ్డి శ్రీనివాసులు జిల్లా కార్యదర్శి తిమ్మారెడ్డి, జి. సత్యనారాయణ రెడ్డి, ఏమ్ మల్లయ్య చౌదరి, నాగభూషనం, విజయకుమార్, హనుమంతరెడ్డి అరుణ, తిప్పరెడ్డి , మేఘనాథ్ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి 15 కుటుంబాలు చేరిక

### పుంజుకుంటున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరి నాగరాజు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల పరిధిలోని శనీశ్వర స్వామి దేవాలయం ఆవరణము నందు ఆదివారం 15 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరి నాగరాజు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. టౌన్ కన్వీనర్ మహబూబ్ బాషా, మన్సూర్ శర్మాస్ వలి, మాబు, సలీం, సైపుల్ల, పరమేష్, జిలాన్, జాను, మురళి, గౌస్, కలీం, నూర్ మహమ్మద్, దాదు, సిలార్ భాష, నారాయణస్వామి, కృష్ణ, పక్రుద్దీన్ రహంతుల్లా, రిజ్వాన్ భాషా, ఆటో సలీం తదితరులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కోరి నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ పుంజుకుంటుంది అన్నారు. వీరంతా సిపిఐ పార్టీ నుంచి పార్టీలోకి చేరారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇస్తుందన్నారు.

## ఘనంగా ముగిసిన బుదిగుమ్మ శ్రీ హనుమంతరాయ స్వామి తిరునాళ్లు

మొదటి పేజీ తరువాయి

గ్రామంలో పౌరాణిక నాటక ప్రదర్శన ఉంటుందని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ పూజా కార్యక్రమలు పూజారిజ్ఞానేశ్వర్ స్వామి నిర్వహించారు. ఈ కార్యక్రమాలు జడ్పిటిసి కె. మమత త్రిలోక్ రెడ్డి సర్పంచ్ రామకృష్ణమ్మ, ఎంపీటీసీవీర బోమన్న, ధర్మకర్త తిమ్మారెడ్డి, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త ఈశ్వరమ్మ, సలహాదారుడు జయ చంద్రశర్మ, పూజారి వాసుదేవ రావు, వీరుపాల్గొని కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలన్నీ కార్యనిర్వహణ అధికారి శోభ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ శివ, ఏఎస్ఐలు రాందాస్, దేవదాస్ పోలీసులచే గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గోవింద్ రెడ్డి, కేశవరెడ్డి, జయరామిరెడ్డి, దొణతిమ్మారెడ్డి, ఎల్లారెడ్డి, చెన్నకేశవరెడ్డి, టీకే కేశవరెడ్డి గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.



# వైకాపా నుంచి తెదేపాలోకి పది కుటుంబాలు చేరిక

## పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తెదేపా నేత పయ్యావుల శ్రీనివాసులు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, వైకాపా నుంచి తెదేపా లోకి చేరుతున్నట్లు బి. రమేష్ నాయక్, భీమన్న నాయక్, చక్రి నాయక్ తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూర్ మండలం పిసి ప్యాపిలి తాండ గ్రామానికి చెందిన పది కుటుంబాలు తెదేపా లోకి చేరగా తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. తెదేపా తమకు అండగా ఉంటుందని, ఎలాంటి కష్టాలు వచ్చినా తెదేపా శ్రేణులను ఆదుకునేందుకు పయ్యావుల కుటుంబం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని పయ్యావుల శ్రీనివాసులు వారికి భరోసా ఇచ్చారు. తెదేపా జనసేన పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని నమ్మి తెదేపా లోకి వచ్చినట్లు వారు తెలిపారు. తెదేపా జనసేన ప్రకటించిన సూపర్ సెక్స్ సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతాయని భావిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వి. రమేష్, ఆర్ రామప్ప, ఎం. ఎర్రి స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రెజరీలో.. "ఆ ముగ్గురు" టెర్రర్ !!

మొదటి పేజీ తరువాయి



ఫిక్స్ చేశారు ఆ రేటు అందితే ఫైల్ అలా అలా అలా అలా ముందుకు సాగుతుంది. లేకపోతే ఎక్కడ వేసిన ఫైలు అక్కడే నిలిచి పోతుంది ఇది ఆ కార్యాల యంలో నిత్యం జరిగే తంతు. జిల్లాకు ఉన్నతాధికారి కార్యాలయంలోని ప్రాంగణంలో ఉన్నప్పటికీ లంచాలకు అలవాటు పడిన ఆ అధికారులు కార్యాలయానికి వచ్చే వారిని నిత్యం వేధింపులకు గురి చేయ డం వారు అందించే వాటిని తీసుకోవడం పనిచేసే పెట్టడం అక్కడ షరా మామూలుగా కొనసాగుతుంది. గతంలో ఓ అవినీతి తిమింగలం ఆ కార్యాల యంలో పట్టుబడి వందల కోట్ల ఆస్తులను ఇతర వస్తువులను జమా చేశాడు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న అధికారులు అదే తంతును కొనసాగించేలా వ్యవహారాన్ని కొనసాగిస్తున్నారు. ఇటీవల ఓ రిటైర్డ్ ఉద్యోగి పదవి విరమణ చేసిన అనంతరం తనకు రావాల్సిన రిటైర్డ్ బెనిఫిట్స్ కోసం కార్యాలయానికి చేరుకున్నాడు. అయితే ఇవన్నీ రావాలంటే మేడమ్ ఓ రేటును ఫిక్స్ చేశారు అది చెల్లిస్తే మీ డబ్బు మీకు అందుతుందని ఆమె తెలియజేశారు. దీంతో ఏమి చేయాలో తెలియక ఆ ఉద్యోగి సతమతమవుతున్నాడు. తనకు రావాల్సిన బెనిఫిట్స్ను తాను పొందేందుకు డబ్బులు ఎందుకు ఇవ్వాలంటూ తనలో తాను మదనపడుతూ ఆవేదన చెందుతున్నాడు. ఇలాంటి అవినీతిపరుల కారణంగా ప్రతిరోజూ ఆ కార్యాలయం చుట్టూ ఎందరో అరణ్య వేదన అనుభవిస్తున్నారు. ఉన్నతాధికారుల సరైన పర్యవేక్షణ లేని కారణంగా ఇలాంటి అధికారులకు కాసుల పంట కురిపిస్తుంది. ఎంత చెప్పినా మారరు ఏమి చేసినా వినరు ఇది ఆ కార్యాలయం తంతు.

ఈ కార్యాలయంలో మొదట అనే ఉద్యోగి దగ్గరికి ఫైల్ వెళ్తుంది అక్కడి నుంచి ఆ రెడ్డికీ ఫైనల్ గా ఆ. మేడం దగ్గరకు చేరుతుంది. ఇది సాధారణంగా ప్రతి కార్యాలయంలో జరిగే తంతే కదా అనుకుంటే తప్పులో కాలేసినట్లే. ఇక్కడే అసలు ట్విస్ట్ ఉందండి. ఈ ముగ్గురు ప్రతి ఫైలుకు ఓ రేటును ఫిక్స్ చేశారు. ఆ ఫైల్ కు సంబంధించి ఆ డబ్బులు చేతికి అందితే తప్ప ఆ ఫైలు ముందుకు కదలదు. ఇది ఆ కార్యాలయంలో నిత్యం జరిగే తంతు. ఈ కార్యాలయంలో పదుల సంఖ్యలో ఉద్యోగులు పనిచేస్తున్న మొత్తం వ్యవహారం నడిపేది నడిపించేది ఆ ముగ్గురే. వీరు కీలకంగా వ్యవహరించి ప్రతి పనికి ఓ రేటును ఫిక్స్ చేసి దానికి అనుగుణంగా పనులను చక్కబెడుతున్నారు. ఇప్పటికైనా ఎందరో నిజాయితీ ఉద్యోగుల బాధను గుర్తెరిగి దర్యాప్తు సంస్థల అధికారులు ఇటువైపు కాస్త కన్నేసి అవినీతితో ట్రెజరీకే టెర్రర్ పుట్టిస్తున్న ఆ ముగ్గురి ఆట కట్టించాలని పలువురు ఉద్యోగులే కోరుకుంటున్నారు.

# కన్నుల పండువగా బొబ్బలకుంట ఆంజనేయస్వామి రథోత్సవం

## అపశృతితో ఉలిక్కిపడ్డ ఆపిలేపల్లి



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** ప్రతి సంవత్సరం మార్గశిర పౌర్ణమి రోజున అపిలేపల్లి గ్రామంలో జరిగే బొబ్బలకుంట ఆంజనేయస్వామి రథోత్సవం శనివారం రాత్రి పన్నెండు గంటల పది నిమిషాలకు కన్నుల పండుగగా ప్రారంభమైంది. ప్రతి సంవత్సరం అనవాతిగా ప్రారంభమయ్యే రథం లాగే కార్యక్రమం స్థానిక బస్టాండ్ నుండి వేలాది పూలహారాలతో వేలాదిమంది భక్తులనోటా ఆంజనేయస్వామి నామస్మరణతో భక్తులు కొంగుబంగారంగా కొలిచే బొబ్బలకుంట ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాలతో కూడిన రథోత్సవం లాగడం ప్రారంభమైంది. రథం ఆంజనేయస్వామి దేవాలయ సమీపంలోకి రాగానే ఉన్నపలంగా రథం ఒకపక్క ఒరిగిపడి కుప్పకూలింది. దీంతో ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డి పరుగులు తీశారు. రథానికి సమీపంలో ఉన్న ఇద్దరు ముగ్గురుకు చిన్నచిన్న గాయాలు కాగా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధి నిర్వహణలో రథం సమీపంలో ఉన్న కుందుర్పి ఎస్ఐ వెంకటస్వామి కాలికి చిన్న గాయం అయింది. అంతకు మినహాయించి భక్తులు ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఎలాంటి ప్రాణనష్టం అసలు జరగలేదు. అనేక సంవత్సరాలుగా కొంగుబంగారంగా కొలిచే బొబ్బిలికుంట ఆంజనేయ స్వామి రథోత్సవంలో ఇలా జరగడం వల్ల తాము ఏమైనా పొరపాట్లు చేసామోనని అని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ క్షణాల్లో ప్రమాదం జరిగిన ఎలాంటి ప్రాణ అపాయం జరగకపోవడంతో భక్తులు ఊపిరి పీల్చుకున్నారు. స్వామి వారి దర్శన కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు, వైసిపి కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య, కళ్యాణదుర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి తనయులు వేరు, వేరుగా రథోత్సవంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించారు.

## రాష్ట్రంలో తెదేపా జనసేన గెలుపును

# ఎవరూ ఆపలేరు

## అత్యధిక మెజార్టీతో కేశవ్ గెలుపు ఖాయం

## జనసేన ఇంచార్జ్ గౌతమ్ కుమార్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో తెదేపా జనసేన గెలుపును ఎవరూ ఆపలేరు అని, అరాచక పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ ను ఇంటికి పంపడానికి జనసేన తరపున జనసైనికులు ఎన్నికల ప్రచారంలో సైనికుల్లా పనిచేస్తామని జనసేన పార్టీ ఉరవకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ గౌతమ్ కుమార్ తెలిపారు. ఆదివారం జనసేన ఇంచార్జ్ గౌతమ్ కుమార్ విలేకరులతో మాట్లాడారు తెదేపా జనసేన తరపున శాసనసభకు పోటీపడే అభ్యర్థుల జాబితాలో కూటమి అభ్యర్థిగా ఉరవకొండ నియోజకవర్గం నుంచి పయ్యావుల కేశవ్ పేరును ఇద్దరు నేతలు ప్రకటించంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. పయ్యావుల కేశవ్ నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలిపించి మరోసారి అసెంబ్లీలో తన గళం వినిపించడానికి జనసైనికులు అందరూ సమిష్టి గా పనిచేస్తామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి తెదేపా జనసేన ప్రభుత్వంతోనే సాధ్యమని పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వంలో ఏ వర్గము సంతోషంగా లేదని, రాష్ట్రాన్ని 40ఏళ్లు వెనక్కి నెట్టారని గౌతమ్ కుమార్ ధ్వజమెత్తారు. చరిత్రలో ఎన్నడూ లేనంతగా రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేశారని విమర్శించారు. రాష్ట్రంలో రైతాంగాన్ని ఆదుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందారని, ఏటా జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగ యువతను వంచన చేశారని మండిపడ్డారు. ఉరవకొండ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి పయ్యావుల కేశవ్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని జనసేన నియోజకవర్గ ఇన్చార్జి గౌతమ్ కుమార్ తెలిపారు.

## వైసీపీ ప్రభుత్వంలో ప్రజా ప్రతినిధులు

# అప్పుల పాలయ్యారు

మొదటి పేజీ తరువాయి



ఏర్పడిందని వారు అన్నారు. కనీసం గ్రామాలకు నిధులు ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేశారన్నారు. సర్పంచ్ నిధులను సైతం పక్కదారి పట్టించారని విమర్శలు చేశారు. గతంలో తెలుగుదేశం పార్టీ హయంలో గ్రామాల్లో మంచి అభివృద్ధి జరిగిందని వారు అభిప్రాయపడ్డారు. అందుకే పరిటాల సునీత నాయకత్వంలో గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతోనే పార్టీలోకి చేరినట్లు వారు వివరించారు. మరోవైపు మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఆస్తులను సైతం అమ్ముకొని పనిచేసిన వారు కూడా నేడు రోడ్డు మీదకు వచ్చారని అన్నారు. ఇక ఎంతో ఖర్చు చేసి గెలిచిన వారు కూడా కనీసం ఒక్క పని చేయలేకపోతున్నారన్నారు. గ్రామాల్లో ఎంతో నమ్మకంతో ప్రజలు ఓట్లు వేసి ఉంటారని అలాంటి సమయంలో ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారు ప్రభుత్వం నిధులు విడుదల చేయక వారు తీవ్ర మానసిక వేదనకు గురయ్యారన్నారు. కొంతమంది సొంత ఖర్చులతో పనులు చేసి అప్పుల పాలయ్యారని అన్నారు. ఇలాంటి పరిస్థితి కచ్చితంగా తెలుగుదేశం పార్టీలో ఉండదన్నారు. గ్రామాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీ ముఖ్య లక్ష్మన్నారు. గతంలో రాప్తాడు నియోజకవర్గం లో అనేక గ్రామాలు అభివృద్ధి చెందిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం రాప్తాడు నియోజకవర్గంలో నీరు సంవృద్ధిగా ఉన్నా వినియోగించుకోలేని దుస్థితి ఏర్పడిందని ఆమె అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యే అవినీతి కారణంగా నియోజకవర్గానికి వచ్చిన పరిశ్రమలు సైతం వెనక్కి వెళ్లిపోయాయని ఎంతోమంది నిరుద్యోగుల శాపం కచ్చితంగా ప్రకాష్ రెడ్డి చూస్తారని అన్నారు. ఎంతసేపు తమ స్వప్రయోజనాలు తప్ప ప్రజా ప్రయోజనాలు ప్రకాష్ రెడ్డికి పట్టడం లేదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబు అధికారంలోకి వస్తేనే రైతులకి నిరుద్యోగులకు ఇతర వర్గాల వారికి న్యాయం జరుగుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. అందుకే సూపర్ సిక్స్ పథకాలను ఆయన తీసుకొచ్చారన్నారు. మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు పంపిణీ, ప్రతినెల 1500 రూపాయల ఆర్థిక సాయం, అమ్మకు వందనం పేరుతో ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరి చదువుల కోసం అమ్మకు వందనం, అలాగే నిరుద్యోగ భృతి, పరిశ్రమల స్థాపన, ప్రతిఏటా రైతులకు 15వేల రూపాయల పెట్టుబడి సాయం వంటి పథకాలు ఉన్నాయని వివరించారు. తనపై ఎంతో నమ్మకం ఉంది రాప్తాడు టికెట్ మరోసారి కేటాయించినందుకు ఆమె చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అందరం కష్టపడి రాప్తాడు నియోజకవర్గం లో భారీ మెజార్టీ సాధించి చంద్రబాబుకు కానుకగా ఇద్దామని ఆమె పిలుపునిచ్చారు.

**పార్టీలోకి చేరిన వారి వివరాలు ఇలా ఉన్నాయి...**

వైకాపా సర్పంచ్ అల్లు త్రిలోక్ నాయుడుతోపాటు అల్లు చంద్రమోహన్, అల్లు విజయ్, బి.ఈశ్వరయ్య, అల్లు రామాంజనేయులు, అల్లు కుమార స్వామి, అల్లు ఆనంద్, అల్లు విక్రమ్, అల్లు సాయి, కమతం ఆంజనేయులు, చిగిచెర్ల కుమార్ రెడ్డి తదితర 11కుటుంబాల వారు ఉన్నారు.

# పూలచర్ల దాహార్తి తీర్చండి మహాప్రభో



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలం పూలచెర్ల గ్రామంలో తాగడానికి నీళ్ళు లేక కిలో మీటర్ల దూరం వెళ్లి, దాహార్తిని తీర్చుకొనే పరిస్థితి ఏర్పడిందని ఆ గ్రామస్తులు లబోదిబోమంటున్నారు. ఈ 15సంవత్సరాలలో మునుపెన్నడూ లేని విధంగా ఈ పరిస్థితిని ఎదుర్కోవడం ఇదే మొదటి సారి అని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తాగడానికి నీళ్లు కోసం కిలోమీటర్ల దూరం వెళ్లి తెచ్చుకునే పరిస్థితి ఏర్పడింది అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి యుద్ధప్రాధిపతకన గ్రామంలో త్రాగునీటిని పంపిణీ చేయాలని ఆ గ్రామస్తులు కోరుతున్నారు.

## ఆకట్టుకున్న ఆల్ ఇండియన్ క్లాసికల్ డాన్స్ ఫెస్టివల్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అభిజ్ఞ నృత్యనిలయం ఆధ్వర్యంలో భారతముని జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆదివారం నగరంలోని త్యాగరాజ సంగీత గానసభ వేదికగా నృత్య పోటీలను నిర్వహించారు. కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇన్చార్జి టి సి వరుణ్ ను అభిజ్ఞ నృత్య నిలయం డైరెక్టర్ చంద్రబాను చతుర్వేది ఆహ్వానించారు. ఈ సందర్భంగా కళాకారులు పలు నృత్యాలను ప్రదర్శిం చారు. గెలుపొందిన వారికి టిసి వరుణ్ చేతుల విధిగా బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం వరుణ్ ను నృత్య నిలయం వారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు ఎంతో ఆకట్టుకున్నాయన్నారు. ఆరోగ్యకర పోటీ ఎప్పుడు ఉత్తేజాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. ఇలాంటి పోటీలు నిర్వహించిన అభిజ్ఞ నృత్య నిలయం వారిని ప్రత్యేకంగా వరుణ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు ఇండ్ల కిరణ్ కుమార్, అవుకు విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద కడపలవారి పల్లెలో వైభవంగా శివపార్వతుల కల్యాణోత్సవం

**- భారీగా తరలివచ్చిన భక్త జన సందోహం**



తనకల్లు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని పెద్దకడపలవారిపల్లెలో శనివా రం రాత్రి శివపార్వతుల కల్యా ణోత్సవం వైభవంగా జరిగింది. కళ్యాణోత్సవానికి కదిరి పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్త జన సందోహం తరలివచ్చి శివపా ర్వతుల కళ్యాణోత్సవాన్ని భక్తులు తిలకించి పునీతులయ్యారు. తొలత గ్రామంలో ఉన్న గ్రామ దేవత నాగదేవత మ్మ అమ్మవారి సన్నిధా నంలో మాఘ పౌర్ణమి సందర్భంగా అమ్మ వారికి అభిషేక ము, శాంతి హెూమము గ్రామ క్షేమ మూర్తము అనంతరం గ్రామంలో ప్రతి ఇంటి నుంచి అభిషేకతీం ర్థములు, కలశములు, ఊరేగింపుగా మంగళ వాయిద్యాల తో అమ్మ వారి సన్నిధికి చేరుకుని వేదమంత్రాలతో,



మిరమిట్లు కొలిపే, విద్యుత్ కాం తులు, వేద మంత్రా లు నడుమ, ప్రత్యేక పూలతో శివపా ర్వతులను అలంకరించి వేలాదిమంది భక్తుల నడుమ శివపార్వతుల కళ్యాణోత్సవం పెద్దక డపలవారిపల్లి గ్రామ పెద్దలు, గ్రామస్తులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా కల్యాణో త్సవాన్ని నిర్వహిం చారు. కళ్యాణోత్స వానికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు , గ్రామస్తులు తదిత రులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపిలో చేరిన టిడిపి కార్యకర్తలు

**- కండువాలు వేసి ఆహ్వానించిన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ అహ్మద్**

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : తలుపుల మండల పరిధిలోని పులిగిం డ్లపల్లి దళిత వాడకు చెందిన పలువురు టిడిపి కార్యకర్తలు ఆదివారం గుంత జయరాజు ఆధ్వర్యం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి ఎస్ మక్బూల్, హిందూ పురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంత మ్మ ల సమక్షంలో పార్టీలోకి చేరగా... వారికి కండు వాలు కప్పి పార్టీలో ఆహ్వానిం చారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రతి ఒక్కరికి అవగా హన కల్పిస్తూ పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని రెండోసారి అధి కారంలోకి తీసుకు రావాలి ఆకాంక్షతో పార్టీలో చేరామన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్ కుమార్, పవన్ కుమార్, సుమిత్ర, జయమ్మ, రాజశేఖర్, శ్రీకాంత్, రామాంజ నేయులు, అంజనమ్మ, ఓబులప్ప, శ్రీరాములు, చెన్నమ్మ పాల్గొన్నారు.



# రాయలసీమ సాహిత్య శిఖరం శింగనమనేని..



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** సింగమనేని వ్రాసిన కథల్లో కథానాయకుడు రాయలసీమ రైతు అని, ఈప్రాంత ప్రజల గాధలు, కన్నీటి వ్యధలు ఆయన కథా వస్తువులని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఎన్జీవో హెూం లో సింగమనేని స్మారక కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సింగమనేని సభకు సత్యబోస్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా రాచపాళెం మాట్లాడుతూ సింగమనేని మన నుండి దూరమై అప్పుడే మూడు సంవత్సరాలు పూర్తి అయింది అంటే నమ్మలేమని అన్నారు. 18 ఏళ్ల వయసులో రచన వ్యాసంగం ప్రారంభించి ఆయన జీవిత చరమాంకం వరకు సాహిత్య కృషి కొనసాగించిన సింగమనేని నారాయణ ధన్యజీవి అని అని కొనియాడారు. వ్యవసాయ శాస్త్రవేత్త ఎమ్మెస్ స్వామినాథన్ కు భారతరత్న ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం, ఆ తర్వాత కొద్దిరోజుల కే రైతులను ఢిల్లీకి రానివ్వకుండా ముళ్ళకంచెలను ఫిరంగులను అడ్డుపెట్టడం మనం చూస్తున్నామని తెలిపారు ఈ స్థితిలో సింగమనేని గారు ఉండి ఉంటే రైతు ల గురించి అద్భుతమైన కథలను వ్యాసాలను వ్రాసేవారన్నారు. ఆయన కథలు ఆలోచింపజేసేవిగా భవిష్యత్తుకు మార్గదర్శకంగా ఉంటాయన్నారు. సింగమనేని కథ రచయిత గనే కాక గొప్ప సాహిత్య విమర్శకుడిగా కీర్తి పొందారు యువకులను ప్రోత్సహించడం వారి రచనల్లోని మంచిని గుర్తించడం ఆయన గొప్పదనం అన్నారు. జిల్లాలో జరిగిన రైతాంగ ఉద్యమాల న్నింటిలో ఆయన చురుకైన పాత్ర పోషించారని మాజీ ఎంఎల్ సి డాక్టర్ గేయానంద్ తెలిపారు. ముఖ్యంగా రాయలసీమ కు నీటి జలాలు మళ్లించాలని అప్పుడే ఈ ప్రాంత కరువు శాశ్వత పరిష్కారమ వుతుందని ప్రగాఢంగా విశ్వసించారు అందుకోసం గ్రామాలకు వెళ్లి ప్రజలను సమీకరించి వివిధ రంగాల నిపుణులతో నిరంతరం ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను ప్రభుత్వం ముందు ఉంచేవారని పేర్కొన్నారు. వామపక్ష ఉద్యమాలకు అండగా నిలిచేవారని తెలిపారు అభ్యుదయ సాహిత్యాన్ని నిరంతరం చదవాలని సాహిత్యమే అన్ని సమస్యలను పరిష్కరించకపోయినా సాహిత్య స్పృహ లేకుండా సమాజంలో సంస్కారవంతమైన జీవితాన్ని గడపలేరని ఆయన భావించేవారు అని తెలిపారు. అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ తనకు ఆయనతో ఉన్న పరిచయాన్ని వారిద్దరి మధ్య జరిగిన సంభాషణలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రచయిత్రి నిర్మల రాణి ప్రముఖ కవి రాజారాం రిటైర్డ్ తాసిల్దారు జయరామప్ప, డిప్యూటీ డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు, సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, డాక్టర్ భాను కిరణ్ డాక్టర్ ప్రసూన, కెవిపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఓ. నల్లప్ప, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం. బాలరంగయ్య, సిపిఎం నగర కార్యదర్శులు వి. రామిరెడ్డి ఆర్ వి నాయుడు, యుటిఎఫ్ నాయకులు రమణయ్య, గోవిందరాజులు, జిలాన్, ఐద్వా జిల్లా అధ్యక్షులు శ్యామల, రామాంజినమ్మ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖరరెడ్డి ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు లక్ష్మి నారాయణ, ప్రజాగాయకుడు ఆదినారాయణ, మహీధర్, తదితరులు పాల్గొన్నారు.

## రాయల సాహితీ వైభవాన్ని తలపించిన “కవితాయాత్ర”



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీకృష్ణదేవరాయల రెండవ రాజధాని పెనుకొండ లో కవితాయాత్ర కార్యక్రమాన్ని స.ర.సం అధ్యక్షులు జాబిలి చాంద్ బాషా ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ కవితాయాత్రకు శ్రీకృష్ణ దేవరాయల విశ్వవిధాయాలయం తెలుగు శాఖాధ్యక్షులు బాలసుబ్రమణ్యం, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డి.కె.చదువుల బాబు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. వీరు మాట్లాడుతూ శ్రీకృష్ణ దేవరాయల రెండవరాజధాని అయిన పెనుకొండలో ఇంత ఘనంగా కవితాయాత్ర జరగడం నిజంగా నాటి సాహితీ వైభవాన్ని తలపించేలా నాటి రాయల భువన విజయానికి ఏమాత్రం తీసిపోకుండా చాలా అద్భుతంగా నిర్వహించిన జాబిలి చాంద్ బాషాను చూసి మేము ఎంతో గర్వపడుతున్నాము అని అన్నారు. ఈ సాహితీ యాత్రలో పాలుపంచు కోవటాని వివిధరాష్ట్రాల నుంచి సుమారు 60 మంది లబ్ధ ప్రతిష్టులైన కవులు విచ్చేసారు. ఈ కార్యక్రమం శ్రీకృష్ణదేవరాయల సాహితీ వైభవాన్ని తలపించజేసేలా కవులు మతసామరస్యం అంశం పైన కవితలు చదివి వినిపించారు. నాటి రాయల చారిత్రక కీర్తిప్రతిష్టలను మరొక్కసారి సాహితీలోకంలో పురుజ్జీవం చేసేలా కవిత, కథ, పాట, పద్యాలతో అలరింపజేశారని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, కేంద్ర సాహిత్యఅకాడమీ యువపురస్కార గ్రహీత డా.వేంపల్లి షరీఫ్, ప్రముఖ బాలసాహితీ వేత్త, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డి.కె.చదువుల బాబు, ఆత్మీయ అతిథులుగా డా షమీవుల్లా, సుమనా జయంతి, అంకె శ్రీనివాసులు, కొత్తపల్లి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. కవులందరూ కవులు, కవయిత్రులను మూడు వేదికలు 1) పుట్టపర్తి నారాయణ చార్యులగారి వేదిక 2) పద్మశ్రీ ఆశావాది ప్రకాశరావుగారి వేదిక 3) కోగిర జైసీతారాంగారి వేదికలలో పాల్గోని, మతసారస్యం, ప్రపంచ శాంతి అంశాలపైన కవితలు చదువారు. ఈ వేదికలలో కవులు, రచయితలు కవిత, కథ, పాట, పద్యాలతో సభలను రంజింపజేసారు. ఆ తరువాత వర్ధమాన సామాజిక సమస్య మతసామరస్యంపై జరుగు చర్చలోను పుస్తక పరిచయ కార్యక్రమం లోను పాల్గొన్నారు. పాల్గొన్న ప్రతి కవికి రచయితకు ప్రశంసా పత్రం, జ్ఞాపిక, మధ్యాహ్న భోజనంతో పాటు, కొండపై వెళ్ళడానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు కవితాయాత్రలో చదివిన కవితలు, కథలు, పాటలు, పద్యాలను జాబిలి మాసపత్రిక ప్రత్యేక సంచికలో ప్రచురించడం జరుగుతుందని ఉపాధ్యక్షులు ఉమర్ ఫారూక్ ఖాన్, కార్యదర్శి శివన్న తదితరులు తెలియజేశారు.

## గెలుపే లక్ష్యంగా పని చేయాలి - మంత్రి ఉష శ్రీ చరణ్



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయ కర్త ఉష శ్రీ చరణ్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలం లోని వెలిదడకల గ్రామంలో గుడిపల్లి, తుంగోడు, వెలిదడకల పంచాయతీలకు చెందిన పార్టీ శ్రేణులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో అనేక సంక్షేమ పథకాలు పొందిన అన్ని వర్గాల ప్రజలు మరో మారు సీఎం గా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ను చూసేందుకు ఎదురు చూస్తున్నారన్నారు. గ్రామ స్థాయిలో కలిసి కట్టుగా పనిచేసి పార్టీ ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. కార్యకర్తలకు తాను అన్ని విధాలా అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. టీడీపీ అబద్ధపు మాటలను నమ్మి పొరపాటున ఓటు వేస్తే రాష్ట్రం లో సంక్షేమ పథకాలు ఆగిపోతాయని కాబట్టి ప్రజలు జగనన్న పాలనను గుర్తు చేసుకోవాలని చెప్పారు. టీడీపీ, జనసేనతో పాటు విపక్షాలన్నీ ఏకమైన ప్రజలు వారికి ఓటుతో సమాధానం చెబుతారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ కన్వీనర్ వెంకట రత్నం, జెడ్పీటీసీ అశోక్, సర్పంచ్ లు గంగమ్మ, నిర్మలమ్మ, నాయకులు రమాకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సిఆర్ వెంకట్రామి రెడ్డి, కిష్టప్ప, శ్రీనివాస్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పిల మండల కమిటీలు ఏకగ్రీవం



చెన్నేకొత్తపల్లి (మేజర్ న్యూస్ ): మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అలాగే మాదిగ సోషలిస్టు పార్టీలకు సంబంధించిన చెన్నేకొత్తపల్లి మండల కమిటీలను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఎం. ఆర్.పి.ఎస్ ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి దామాజిపల్లి గ్రామానికి చెందిన జి. ఆదినారాయణ ఆదివారంనాడు ఒక ప్రకటనలో పాత్రికేయులకు తెలియ చేశారు.మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లి లోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. ఆదినారాయణ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చెన్నేకొత్తపల్లి మండల ఎం.ఆర్.పి.ఎస్ అలాగే ఎంఎస్‌పి ల నూతన కమిటీలను హాజరైన సభ్యులు ఏకగ్రీవంగా కముటీలను ఎన్నుకున్నారు. చెన్నేకొత్తపల్లి మండల ఎం.ఆర్.పి.ఎస్. నూతన కమిటీ సభ్యులు గౌరవ అధ్యక్షులుగా వెంకటంపల్లి గ్రామానికి చెందిన చిన్న ముత్యాలప్ప, అధ్యక్షులుగా బసంపల్లి గ్రామానికి చెందిన జనార్ధన్, ఉపాధ్యక్షులుగా పులేటిపల్లి గ్రామానికి చెందిన బి. ఓబులపతి , బసంపల్లి గ్రామానికి చెందిన బి కార్తీక్, ప్రధాన కార్యదర్శిగా బసంపల్లి గ్రామానికి చెందిన సాయిప్రసాద్, సహాయ ప్రధాన కార్యదర్శిగా న్యామద్దల గ్రామానికి చెందిన రాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ఎం.పి.ఎస్ మండల కమిటికీ గౌరవ అధ్యక్షుడిగా వెంకటంపల్లి గ్రామానికి చెందిన జి.లింగమయ్య, అధ్యక్షుడిగా ప్రసన్నాయిపేట గ్రామానికి చెందిన జి. చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా దామాజిపల్లి గ్రామానికి చెందిన అమర్, ప్రధాన కార్యదర్శిగా ఓబులంపల్లి గ్రామానికి చెందిన వీర చిన్నయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈసమావేశంలో మండలంలోని ఇతర గ్రామాలకు చెందిన యువకులు పాల్గొన్నారు.

# అక్షరాస్యతపై అవగాహన ర్యాలీ




గోరంట్ల, మేజర్ న్యూస్ : స్థానిక ఎస్‌పివిఎం డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్- 2 ప్రత్యేక శిబిరం 3వ రోజులో భాగంగా ఆదివారం శిరగం వాండ్లపల్లి గ్రామంలో అక్షరాస్యతపై అవగాహన ర్యాలీ, అందరికీ విద్య అవసరమని తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. అక్షరాస్యతపై సర్వే నిర్వహించి, బడి ఈడు పిల్లలు అందరూ బడీలో ఉండాలని, నిరక్షరాస్యులకు విద్యను అందించాలని అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో అక్షరాస్యత అవసరం గురించి కళాశాల ప్రిన్సిపల్ భక్తవత్సలం, ఎన్ఎస్ఎస్ పిఓ బాలమోహన్, అధ్యాపక బృందం జునిద్ బాషా, రఘునాథరెడ్డి తదితరులు వివరించడం జరిగింది.

# ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మను కలిసిన నాయకులు



పెనుకొండ, మేజర్ న్యూస్ : జనసేన పార్టీ పెనుకొండ పట్టణ అధ్యక్షులు లోకేష్ మరియు పరిగి మండలం కన్వీనర్ సురేష్ పెనుకొండ నియోజకవర్గం సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం, జుబేర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యకర్తలతో కలిసి తెలుగు దేశం , జనసేన పార్టీల పెనుకొండ నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మకు అభినందనలు తెలియజేయడం జరిగింది. అనంతరం పెనుకొండ నియోజకవర్గం పట్టణ అధ్యక్షులు లోకేష్ యొక్క ఆర్ఎల్ రెడ్ కేఫ్‌లో పెనుకొండ పట్టణ నాయకులు, పరిగి మండలం నాయకులు, రొద్దం మండలం నాయకులు సమావేశమై జనసేన అధినేత పవణ్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తెలుగుదేశం మరియు జనసేన పార్టీ ల ఉమ్మడి అభ్యర్థి అయిన సవితమ్మ విజయానికి ప్రతి ఒక్కరూ భూతు స్థాయిలో బలంగా పనిచేయాలని నిర్ణయించడమైనది. పెనుకొండ పట్టణ నాయకులు వీరమహిళ శ్రీదేవి, బాబాపక్రుద్దీన్, రమేష్, పూల నరేంద్ర, పరిగి మండలం నాయకులు అశ్వర్థ, నాగేష్, రవితేజ, రామాంజి, రొద్దం మండలం నాయకులు ఆంజినేయులు, గిరీష్, నాగార్జున కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైయస్సార్ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి - చింతకాయల నరేష్..

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : వైయస్సార్ ట్రేడ్ యూనియన్ సత్యసాయి జిల్లాకు జనరల్ కార్యదర్శిగా చింతకాయల నరేష్ అను నన్ను నియమించినందుకు, పార్టీ అభివృద్ధి కోసం



అహర్నిశలు కృషి చేస్తారని నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కేతిరెడ్డి నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించినందుకు, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఎమ్మెల్యేను సత్కరించారు. ఈ కార్యక్రమంలో 32 వ వార్డు ఇంచార్జ్ భాస్కర్, జిల్లా వారి భాస్కర్ రెడ్డి, టౌన్ క్లస్టర్ టు ఉపాధ్యక్షులు వంట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరంలో టిడిపి జెండా ఎగురవేయడానికే వచ్చా..

**- తుంపర్తి గ్రామ రైతులకు న్యాయం చేస్తాం..**

**- రైతుల భూములను వైసిపి నాయకులు పంచుకున్నారు..**

**- తుంపర్తికి చెందిన నాయకులు తిరిగి టీడీపీ గూటికి..**



ధర్మవరం మేజర్ న్యూస్ : ధర్మవరంలో వైసిపి పాలనకు ముగింపు పలికి.. తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేయడానికి వచ్చానని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ఆదివారం తుంపర్తి గ్రామానికి చెందిన కీలక నాయకులు తిరిగి తెలుగుదేశం పార్టీలోకి వచ్చారు. గతంలో తెలుగుదేశం పార్టీలో ఉన్న ఆంజనేయులు, శ్రీరాములు, వెంకట రాముడు, గంగమ్మ నాగలక్ష్మి తో పాటు 40 కుటుంబాల వారు వైసిపి నాయకుల మాటలు నమ్మి 2019 ఎన్నికలకు ముందు ఆ పార్టీలో చేరారు. అయితే అప్పట్లో వారి భూములను ఇళ్ల పట్టాల కోసం తీసుకొని సరైన పరిహారం ఇవ్వకుండా వేధించారన్నారు. న్యాయం చేస్తానని కేతిరెడ్డి హామీ ఇచ్చినా కనీస స్పందన లేకపోవడంతో వారు తిరిగి తెలుగుదేశం పార్టీలోకి వచ్చారు. వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ ఆరోజు పేదలకు ఇళ్ల పట్టాలిస్తామని అన్యాయంగా తమ భూములను లాక్కున్నారని కనీసం పంటలు పూర్తయ్యే వరకు ఉండమన్నా.. కణికరించమన్నా.. వినలేదన్నారు. సరైన పరిహారం ఇవ్వకుండా తమను ఇబ్బందులకు గురి చేశారని చెప్పారు. ఆ తర్వాత కేతిరెడ్డి న్యాయం చేస్తానని పార్టీలోకి ఆహ్వానించారని అయితే ఆయన కూడా తమను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిటాల శ్రీరామ్ తోనే తమకు న్యాయం జరుగుతుందన్న ఉద్దేశంతోనే పార్టీలోకి చేరినట్లు వారు ప్రకటించారు. అనంతరం పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఎక్కడైనా భూ సేకరణ చేస్తే ముందుగా బాధితులకు తగిన పరిహారం ఇవ్వాల్సి ఉంటుందని కానీ కనీసం బాధితులను పట్టించుకోకుండా వారిపై దౌర్జన్యం చేస్తూ భూములు తీసుకోవడం ఒక ధర్మవరం నియోజకవర్గం లోనే జరుగుతోందని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మీకు పరిహారం విషయంలో తగిన న్యాయం చేస్తామన్నారు. అలాగే ఇక్కడ అక్రమంగా భూములు తీసుకున్న వారి నుంచి వెనక్కి తీసుకుంటామని కూడా స్పష్టం చేశారు. ధర్మవరంలో టీడీపీ జెండా ఎగురవేయడమే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి మాజీ చైర్మన్ చిగిచెర్లా ఒబిరెడ్డి, మాజీ ఎంపీపీలు మద్దిలేటి, వేణుగోపాల్ రెడ్డి, లక్ష్మన్న, మాజీ జెడ్పీటీసీ మేకల రామాంజనేయులు గొట్లూర్ శ్రీనివాసులు, ఫణి కుమార్,కోతపెట ఆది, కత్తుల బాబ్జి, రాఘవరెడ్డి, రాంపూర్ శీ నా, వరదరాజులు, శ్రీనివాస రాజు, ముచురామి క్రిష్ణ, తలారి బాబు, బొట్టు కిష్టా పాల్గొన్నారు.

# జగనన్నతోనే సంక్షేమ పాలన సాధ్యం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పాలన సాధ్యమవుతుందని వైకాపా నాయకుడు చరణ్‌రెడ్డి అన్నారు. ఆయన పట్టణంలోని కొలిమిచింతమాను, ఎయిర్‌టెల్ ఏరియా, చర్చి వీధులలో ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన గడపగడపకు తిరుగుతూ నాలుగున్నర సంవత్సరాల జగన్ పాలనలో రాష్ట్రంలో సంక్షేమ పాలన నిరంతరాయంగా సాగిందని, ఈ కారణంగా ప్రజలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందారన్నారు. ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి రాష్ట్రాన్ని సంక్షేమాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దారని, విద్యార్థుల కోసం అమ్మఒడి, రైతుల కోసం వైఎస్సార్ రైతు భరోసా, విదేశి విద్యకు ఆర్థిక చేయూత, పేద విద్యార్థులకు వారికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడంతో పాటు, మహిళలకు తక్కువ వడ్డీకి రుణాలు అందించిన ఘనత ఈ రాష్ట్ర ముఖ్యమంత్రికే చెందుతుందని, మరోసారి ఆయనను ముఖ్యమంత్రిని చేసి మరిన్ని సంక్షేమ పథకాల అమలు కోసం పాటు పడుదామని ఆయన పిలుపునిచ్చారు. నేడు సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేని తేదేపా నాయకులు కల్లిబొల్లి మాటలతో ప్రజలను మోసం చేయడానికి సిద్ధం అవుతున్నారని, వారి చర్యలను ఎండగట్టాల్సిన అవసరం ఎంతైనా వుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సరోజా నాగేనాయక్, పట్టణాధ్యక్షుడు ధనుంజయరెడ్డి, ఉప సర్పంచ్ రాజారెడ్డి, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, అగ్రిచైర్మన్ పోతుల రామకృష్ణరెడ్డి, జడ్పిటిసి జయరాం నాయక్, ఎంపిపి ప్రమీల నరసింహమూర్తి, వైస్ ఎంపిపి రామలక్ష్మమ్మ, సత్యనారాయణ, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ నూరుల్లా, సింగల్‌విండో ప్రసిడెంట్ రఘురామిరెడ్డి, శంకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శివారెడ్డి, గంగంపల్లి నాగభూషణరెడ్డి, సచివాలయ కన్వీనర్ సమరసింహారెడ్డి, మండల సేవాదళ్ అధ్యక్షులు కృష్ణారెడ్డితో పాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగిసిన వైఎస్ఆర్సిపి పాదయాత్ర

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కావాలన్నా తలంపుతో నాడు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఆశీస్సులతో మాజీ వైస్ చైర్మన్ చందమూరి నారాయణరెడ్డి నేతృత్వంలో నియోజకవర్గంలోని తాడిమర్రి నుండి చిల్లవారిపల్లి కోటేశ్వర స్వామి ఆలయం వరకు రెండవ రోజు పాద యాత్రను విజయవంతం చేశారు. ఈ పాదయాత్రలో కౌన్సిలర్ గజ్జల శివ తోపాటు నాయకులు తొండమాల రవి, కృష్ణమూర్తి, చెలిమి పెద్దన్న, చందమూరి గోపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు బాలిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం వైఎస్సార్సీపీ పార్టీ చేపట్టిన పలు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పాదయాత్రను ముందుకు తీసుకెళ్లారు. తదుపరి చందమూరి నారాయణరెడ్డి మాట్లాడుతూ ఏ ప్రభుత్వము చేయని ప్రభుత్వ సంక్షేమ పథకాలను నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్



రెడ్డి తన ఆలోచనతో, కృషితో, అహర్నిశలు రాష్ట్ర ప్రజలకు జరిగిందని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి అహర్నిశలు శ్రమిస్తూ ఉంటే ప్రతిపక్ష పార్టీలు బురద చల్లడం సరియైన పద్ధతి కాదని ఇతవు పలికారు. తన నియోజకవర్గంలో అన్ని వర్గాల వారికి, కుల మతాల కు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా నవరత్నాల పథకాన్ని అర్హులైన వారందరికీ కూడా అందించడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో వేలాదిమందికి ఇంటి పట్టాలను ఇవ్వడం జరిగిందని, డ్వాక్రా మహిళలకు లోన్లు, ఉపాధి హామీ పనులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ వార్డు ఇన్చార్జులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆసుపత్రి తనిఖీ చేసిన ఎమ్మెల్యే తిప్పేస్వామి

రొళ్ల, మేజర్ న్యూస్: మడకశిర నియోజకవర్గం ఎమ్మెల్యే టీటీడీ బోర్డు మెంబెర్ అయిన డాక్టర్ తిప్పేస్వామి ఆదివారం రొళ్ల ప్రభుత్వసుపత్రిని తనిఖీ చేశారు. ముందుగా రొళ్ల శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు జరిపించి దేవుని ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. అనంతరం హాస్పిటల్లో రికార్డులు పరిశీలించి అక్కడ ఉన్న సిబ్బంది పని తీరు అడిగి తెలుసుకున్నారు. తనిఖీ సమయంలో హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ సృజన, రొళ్ల ఎంపీటీసీ నాగేంద్ర కాకి ఎంపీటీసీ యారగుంటేశ్వర, జిల్లా పంచాయతీ రాజ్ విభాగం సెక్రటరీ ఆంజనేయులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శ్రీనివాస్ సోషల్ మీడియా కన్వీనర్ మహంతేష్ రత్నగిరి రాజు సచివాలయం కన్వీనర్ గోవిందప్ప, దేవదాస్, డొద్దేరి గోవిందరాజ్, సచివాలయం కన్వీనర్ మంజునాథ్, డీలర్ తిప్పేస్వామి, రామకృష్ణ, ఇతరుల పాల్గొన్నారు.

## బంజారాల సింహగర్జనకు తరలిన గిరిజనులు

తనకల్లు, మేజర్ న్యూస్ : ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ ఆధ్వర్యంలో ఆదివారం కదిరిలో నిర్వహిస్తున్న బంజారాల సింహగర్జనకు మండలంలోని బంజారా నాయకులు గిరిజన మహిళలు గిరిజనులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఉత్తన్న నాయక్, రమణ నాయక్, శంకర్ నాయక్, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి పార్వతీ పరమేశ్వరుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గల శివాలయం నందు నేడు మండల కేంద్రా నికి చెందిన బొడ్డు సాంబశివ, లక్ష్మీ దేవమ్మల కుమారుడు బొడ్డు నాగరాజు, బొడ్డు అరుణ, బొడ్డు నటరాజుల ఆధ్వ ర్యంలో గణపతి, పార్వతీపరమేశ్వరుల విగ్రహ ప్రతిష్ట కార్యక్ర మాన్ని అత్యంత వైభవంగా నిర్వహి స్తున్న ట్లు వారు తెలిపారు. భక్తులు, ప్రజలు పూజా కార్యక్ర మంలో పాల్గొని, తీర్థ ప్రసాదాల స్వీకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :మండలంలోని తంగేడుకుంట ఉన్నత పాఠశాలలో పదవ తరగతి 2007-08 బ్యాచ్ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆధ్వ ర్యంలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహిం చారు. ఈ కార్యక్ర మంలో పూర్వ విద్యా ర్థులు అందరూ పాల్గొ ని తమ తీపి గుర్తులు నెమరు వేసుకున్నారు. రోజంతా ఎంతో ఉత్సాహంగా గడు పుతూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరిం చుకున్నారు. దాదాపు 15 సంవత్సరాల క్రితం తామంతా ఇక్కడ పదవ తరగతి చదువు కున్నామని, అప్పటి ఉపాధ్యాయులు మాకు ఎంతో చక్కగా బోధించడంతో మేము సాఫ్ట్వేర్ ఇంజనీర్లు, గాను పలు ఉద్యోగాలలో స్థిరపడినట్లు వారు తెలిపారు. ఉపాధ్యాయులు రాధమ్మ, అమృ తవల్లి, రవి కుమార్ , రమేష్ , కరుణాకర్ రెడ్డి పాల్గొని పూర్వ విద్యార్థులను ఉద్దేశించి సందేశం ఇచ్చారు. అనంతరం విద్యార్థులచేత గురు వులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమ నిర్వా హణ కమిటీ సభ్యులు జేజే%శీ%ద్ర , అశోక్ కుమార్, అంజలి , రోహిత్ , మున్నిరా జయచంద్ర బాబు , అశోక్. పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# క్యాడర్‌తో చర్చించాకే భవిషత్ రాజకీయ ప్రణాళిక సిద్ధం చేసుకుందాం

**- పార్టీ క్యాడర్ ను ఎటువంటి పరిస్థితుల్లోను వదులుకోను - గుండుమల తిప్పేస్వామి**

**- రెండవ రోజు కొనసాగిన రాజీనామాలు - క్యాండెట్ ను మారుస్తామని భరోసా ఇస్తే తప్పా పార్టీలో కొనసాగలేం**

**- 4 రోజుల్లోపు అభ్యర్థి మార్పులో పునరాలోచించాలని అధిష్టానంకు అల్టిమేట్ ఇచ్చిన గుండుమల వర్గం**



**మడకశిర మేజర్ న్యూస్ :** తాను త్రికరణ శుద్ధితో పార్టీ శ్రేణులు ,కార్యకర్తల మనోభావాలను గుర్తెరిగిన వాడినని మీలో ఒక్కడిగా మీ వెంటే ఉంటానని నియోజక వర్గ సమన్వయ కర్త గుండుమల తిప్పేస్వామి పార్టీ శ్రేణుల నుద్దేశించి పేర్కొన్నారు. పార్టీ అధినేత నారా చంద్రబాబు ఈ ప్రాంత లో నెలకొన్న అనిశ్చిత రాజీయ పరిస్థితులను చక్కదిద్ది , సాదారణ పరిస్థితులు నడుమ, ప్రజా సంఖ్యాబలం, పార్టీ అనుబంద సంఘాల కమిటి ఆధిఖ్యం వుంటున్న విషయాన్ని విశ్మరించి వ్యక్తిగత సర్వే నివేదికలు ఆధారంగా మాజీ ఎమ్మెల్యే ఈరన్న తనయుడు డాక్టరు సునీల్ కుమార్ ను అభ్యర్థిగా ప్రకటించడాన్ని నిరశిస్తూ గుండుమల వర్గం శనివారం బాలాజీ నగర్ లోని పార్టీ కార్యాల యంలో తీవ్రంగా ప్రతిఘటి స్తు నిరశన గళం విప్పుడంతో పాటు పార్టీ పదవులకు రాజీనామా చేసి అదిష్టాన నిర్ణయంపై నిప్పులు చెరిగిన విషయం విదితమే. ఇదిలా వుండగా ఆదివారం సైతం నిరశన కారులు గుండుమల నివాసం వద్దకు చేరుకొని నమ్మించి మేసం చేసిన పార్టీతో మనకు పనేంటన్న అంటూ నియోజక వర్గం పరిదిలో వుంటున్న తెలుగు తమ్ముళ్ళు తరలివచ్చిన మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రధాన కార్యదర్శులు, క్లష్టర్, యూనిట్, బూత్ , ఇన్చార్జులు, జిల్లా అధ్యక్షులు, తదితర పార్టీ అనుబంద సంఘాలు ఆదివారం సైతం రాజీనామాల పర్వం కొనసాగించారు. ఈ సందర్భంగా గుండుమల అనుయులకు శాంతిప్ప చేస్తూ పార్టీ కన్నా నాకు నన్ను నమ్ముకున్న మీరు నాకు ముఖ్యమని పేర్కొన్నారు. మమ్మల్ని ఎటువంటి పరిస్థితుల్లో వదులుకోను, నాకు అను నిత్యం వెన్నంటే వుండి నా మాటే శిరోధార్యంగా భావించి పార్టీకి అండగా నిలిచారని కితాబుచ్చారు. ఇంతగా పార్టీ కేడర్ నా వెంట వుండి కూడా అధిష్టానం అనాలోచితంగా ప్రత్యర్థి వర్గం కు అభ్యర్థిత్వం కట్టబెట్టడం వెనుక మర్మం అంతు చిక్కడం లేదన్నారు. మీతో కూలంకుషంగా చర్చించాకే రాజకీయ భవిషత్ ప్రణాళికను రూపు దిద్దుకుందామని పేర్కొన్నారు. అభ్యర్థిత్వం కట్టబెట్టిన ఫరవాలేదని అద్యైర్యపడకండని బిఫారం వచ్చే వరకు పోరాడి తాము ప్రతి పాదించిన వ్యక్తికి దక్కేలా చివరకు పోరాడి దక్కించుకుందామని భరోసా ఇచ్చారు. తాము సంఘీభావంగా తీర్మానం చేసాం కదా అదిష్టానం దృష్టికి తీసుకు పోదాం, మార్చి ఒకటి వరకు అధిష్టానం కు గడువు ఇచ్చి నిర్ణయం కోసం వేచి చూద్దాం అంతవరకు హింసాత్మక సంఘటనల జోలికి పోకుండా సంమ యనం పాటించాలని హితవు పలకగా పార్టీ శ్రేణులు శాంతించి వెనుదిరిగారు. మొత్తం మీద అభ్యర్థి పేరు ప్రకటనతో టిడిపి శ్రేణుల్లో కాక రేపి వర్గ పోరు బహిర్గతం విశేషం. మొత్తం మీద అదిష్టానం దిగివచ్చి అభ్యర్థిని మారుస్తుందా? లేదా రెండు వర్గాలను ఒక్క తాటిపైకి తెచ్చి సమన్వయం చేసి విజయబావుట ఎగుర వేస్తుందా అన్నది వేచి చూడాల్సి వుంది. ఒక వేళ అధిష్టానం రెండు గ్రూపులను ఒక్కటి చేసిన అభ్యర్థి గెలుపుకు సహకరించు కుంటారా అన్నది ఇదమిత్తంగా వుంటోన్నది మేదవుల మెదడును తొలి వేస్తోంది.

# శాస్త్రీయ ఆలోచనతోనే సామాజిక మార్పు సాధ్యం



కదిరి , మేజర్ న్యూస్ : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివా రం స్థానిక ఎన్జీవో హోం లో ఆ సంస్థ జిల్లా ఉపా ధ్యక్షులు బి. నరసారెడ్డి అధ్యక్షతన పిల్లా కుమార స్వామి రచించిన "శాస్త్రీయ ఆలోచన" అనే గ్రంథాన్ని ఆవిష్కరిం చారు. ఈ కార్యక్ర మంలో ముఖ్య అతి థులుగా డాక్టర్ సి.వి మదన కుమార్, న్యా యవాది నరసిం హులు, యుటిఎఫ్ నాయకులు శ్రీనివాసులు, సుబ్బా రెడ్డి ఎల్ఐసి ఏజెంట్ల సంఘం నాయకులు బయప్ప, జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ఆదిశేషు, ఇంద్రజాల కులు నబి. రచయిత పిల్లా కుమారస్వామి, పెన్షనర్ల సంఘం నాయకులు వీరస్వామి పాల్గొన్నారు. అధ్యక్షుడు నర్సారెడ్డి మాట్లాడుతూ జనవి జ్ఞాన వేదిక కదిరి ప్రాంతంలో ఉన్న అనేక మూఢనమ్మకాల పై ప్రజలను చైతన్యం చేయడానికి రకరకాల రూపాలలో ప్రయత్నం చేస్తుందని చెప్పారు. మూర్చ వైద్య శిబిరాలను, విద్యార్థులకు చెకుముకి పరీక్షలను నిర్వహిస్తోందన్నారు. ఆయన స్వయంగా మ్యాజిక్ ఫైర్ ప్రదర్శిం చి ప్రేక్షకులను ఆశ్చర్య చకితుల్ని చేశారు. ముఖ్య అతిథి మదన్ కుమార్ మాట్లాడుతూ రచయిత పిల్లా కుమారస్వామి తన వంతు సామాజిక బాధ్యత నెరవేర్చాడని అన్నారు. శాస్త్రీయఆ లోచన మనిషిని ఉన్నతంగా ఆలోచింప చేస్తుందని, మూఢ విశ్వాసాలకు గురికా కుండా చేస్తుందని అన్నారు. శాస్త్రీయ ఆలోచన సమాజ మార్పుకు దోహదం చేస్తుందని ఆయన అన్నారు. చాలామంది ఈ దిశగా కృషి చేస్తూ ఉన్నారని అందువల్లనే సమాజంలో ఇప్పుడిప్పుడే మార్పులు వస్తున్నాయని అన్నారు. వేయడానికి ఇలాంటి శాస్త్రీయ ఆలోచనా ధోరణి గల పుస్తకాలు ఎక్కువగా రావాలని, ఈ పుస్త కాలనే సోషల్ మీడి యాలో వేరువేరు రూపాలలో ప్రచారం చేయాలని ఆయన కోరారు. ఈ సంద ర్భంగా సైన్సు క్యాలెం డర్ ను ఆవిష్కరిం చారు. ఈ కార్యక్ర మంలో వీరస్వా మి, చంద్రాయుడు, సాహితీ స్రవంతి నాయకులు రాజశేఖర్, కదిరి అభివృద్ధి వేదిక నాయకులు చింతా శ్రీనివాసులు, రైతు సంఘం నాయకులు సుబ్బిరెడ్డి, సిపిఎం నాయకులు నరసిం హులు, ఎస్ఎఫ్ఐ నాయకులు బాబ్జాన్, సిఐటియు నాయకులు యాకూబ్ ఖాన్ తదిత రులు పాల్గొన్నారు.

# 'అరుదైన తాళపత్ర శాసనాలకు ప్రతి శాసనాలు'

**- వెల్లడించిన చరిత్రకారుడు మైనాస్వామి**

కదిరి, మేజర్ న్యూస్ : శాసనాలు రాతి బండ లపై, రాగి రేకులపై వుంటాయి. తాళప త్రాలపై శాసనాలను రాయడం అత్యంత అరుదైన విషయం. కదిరికి 13 కి.మీ. దూరంలోని పాలపాటి దిన్న ఆంజనేయ స్వామి గుడికి సంబంధించిన అంశా లను తెలిపే తాళపత్ర శాసనా లకు నకలు శాసనాలను చరి త్రకారుడు మైనా స్వామి ఆదివారం నాడు బయట పెట్టారు. నల్లచెరువు మండలం పాలపాటి దిన్న గ్రామానికి చెందిన పట్రా కుల గురువు వంశానికి చెందిన పట్రా రామకృష్ణ అభ్యర్థన మేరకు మైనా స్వామి శాసనాన్ని చదివి విశ్లేషించారు. ఒక వెదురు బుంగలో రెండు దళసరి తాళ పత్రాలు వున్నాయి. ఒకటి చిన్నది. మరొకటి పెద్దది. ఇవి ప్రతి శాసనాలుగా గుర్తించారు. విజయనగర సామ్రాజ్యాన్ని పాలించిన సంగమ వంశ ప్రభువు రెండో విరూపాక్షరాయల కుమారుడు రెండో ప్రౌఢదేవరాయలు సామాన్య శకం 1474 జయ నామ సంవత్సరం మాఘశుద్ధ ద్వాదశి గురువారం నాడు పట్రా కుల గురువు సోమి నాయుడు కు రాయించి ఇచ్చిన శాసనమని చరిత్రకారుడు విశ్లేషించారు. పెనుకొండ రాజ్యం ఎరమంచినాడులోని కదిరి కూటగుళ్ల సీమలో సోమి నాయుడును కులగురువుగా నియమిస్తూ ప్రభువు ప్రౌఢదేవరాయలు శాసనం రాయించినట్టు మైనాస్వామి వివరిం చారు. శివ ప్రశస్తి: పెద్ద పత్రంలో శివప్రసస్తి వుంది. పత్రము పై భాగంలో భైరవుడు, శివలింగము మరియు ఆంజనేయస్వామి చిత్రాలు ఉన్నాయి. అందులో సంస్కృతం-తెలుగు భాషలున్నాయి. తిరుపతి సమీపంలోని చంద్రగిరి మల్లికార్జున స్వామి గుడి, పాలపాటి దిన్న వీరాంజనేయ స్వామి వంటి విషయాలు న్నాయని చరిత్రకారుడు చెప్పారు. శివ ప్రశస్తి శాసనాన్ని ఆదినారాయణ స్వామి రాయగా రంగానాయని నరసింహనాయుడు నకలును రూపొందించారు. శివప్రశస్తి పత్రంలో వీరాంజనేయ స్వామి పూజలు మరియు ప్రసాదాలు,రేవణసిద్ధ గురుస్వాముల గురించి వుందని మైనాస్వామి పేర్కొన్నారు.

## పెనుకొండ ఎమ్మెల్యే టికెట్ నిర్ణయాన్ని

# టిడిపి అధిష్టానం వెనక్కి తీసుకోవాలి

### – మాజీ ఎమ్మెల్యే, బికే పార్థసారథి



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం బి కే పార్థసారథికి ఎమ్మెల్యే టికెట్ ను తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం ఇవ్వనందుకు పెనుకొండ నియోజకవర్గము 5 మండలాల నుండి నాయకులు , కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జీ బికే పార్థసారథి మాట్లాడుతూ పెనుకొండ నియోజకవర్గము నుండి అభిమానంతో వచ్చిన నాయకులకు , కార్యకర్తలకు పేరు పేరున ధన్యవాదాలు. మీ అభిమానం కలకాలం ఇలాగే ఉండాలని కోరుతున్నాను. నిన్న తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం విడుదల చేసిన తెలుగుదేశం పార్టీ పెనుకొండ నియోజకవర్గ టికెట్ ఇవ్వనందుకు నాకు చాలా బాధగా ఉంది. మీ బాధను, ఆవేదనను అర్థం చేసుకొంటాను. తెలుగుదేశం పార్టీ అధినేత పిలుపు మేరకు రేపు అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును కలసి మీ ఆవేదన, మనకు టికెట్ ఎందుకు నిరాకరించారు అనే అంశంపై ఆయనకు విన్నవిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీకి సేవలు చేసిన వ్యక్తికి విలువ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం టిడిపి జిల్లా అధ్యక్షులుగా ఉన్న బి కే పార్థసారథిని సంప్రదించకుండా టికెట్ నిరాకరించడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన వారు ముక్తకంఠంతో తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నారా చంద్రబాబు నాయుడు బుజ్జగించే ప్రయత్నంలో పార్లమెంటు సభ్యులుగా లేక ఎమ్మెల్సీగా ఉండాలని చెప్పిన దాన్ని తిరస్కరించాలని ఖరాఖండిగా కోరారు. పెనుకొండ నియోజకవర్గ టికెట్ బి కే పార్థసారథికి ఇవ్వాలని కోరారు. లేకుంటే పెనుకొండ నియోజకవర్గములో ఇండిపెండెంట్ గా పోటీ చేయాలని, పెనుకొండ నియోజకవర్గ క్యాడర్ మొత్తం బి కే పార్థసారథి వెంట నడుస్తామని తెలిపారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# సంక్షేమ పథకాలు కావాలంటే మళ్లీ వైయస్సార్ ప్రభుత్వం రావాలి

### – ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో సభ్యుడిగా చేసి ఇంత పెద్ద కుటుం బాన్ని నాకు ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగనన్నకు ఎప్పటికీ రుణపడి ఉంటానని కదిరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ పేర్కొన్నారు. ఆదివారం నంబుల పూలకుంట మండల పరిధిలోని వెలిచలమల గ్రామం లో బోరెడ్డి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడు తూ.. ప్రజలందరూ చల్లగా ఉండాలంటే ఫ్యాన్ కింద ఉండాలి.. సైకిల్ గుజిరిలో ఉండాలి, గాజు గ్లాస్ సింక్లో ఉండాలన్నారు.

జగనన్న మరోసారి ముఖ్యమంత్రి అయితే నవరత్నాలతో పాటు మరెన్నో రత్నాలను మీకు అందిస్తాడ న్నారు. జగనన్న నాకు ఇంత పెద్ద కుటుం బాన్ని ఇచ్చినందుకు ముందుగా జగనన్నకు రుణపడి ఉంటాను. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు పెద్దపేట వేస్తోంది. మైనార్టీ కోటా లో జగనన్న నాకు ఇక్కడ టికెట్ ఇచ్చా రు. బీసీ కోటా లో హిందూపురం ఎంపీ టికెట్ శాంతమ్మకి ఇచ్చారన్నారు. మా ఇద్దరినీ అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని ఇక్కడికి విచ్చేసిన ప్రతి ఒక్కరిని పేరుపేరునా అభ్యర్థిస్తున్నాను. జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్ళీ జగనన్న ముఖ్యమంత్రి కావాలి. అందుకే ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తారని మనస్ఫూర్తిగా కోరుకుం టున్నాను. చంద్ర బాబు వస్తే ఈ పథకాలన్నీ ఎత్తేస్తాడు. అందుకే ప్రతి ఒక్కరూ బాగా ఆలోచించి ఫ్యాన్ గుర్తుపై మీ ఓటు వేస్తారని మరో క్కసారి మిమ్మల్ని ప్రాధేయపడుతున్నాను. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశానికి హాజరైన కదిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి ఎస్ మక్బుల్, హిందూ పురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మలకు స్థానిక బోరెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘన స్వాగతం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రెక్కమాను గ్రామం నుంచి 200 మోటార్ బైకులతో భారీ ర్యాలీ నిర్వహించగా దారి పొడవున పూలమాలలతో సత్కరిస్తూ ఆహ్వానం పలికారు. ర్యాలీలో అభిమానుల కేరింతలతో పాటు ఉరకలేత్తే ఉత్సా హంతో జై జగన్ నినాదాలతో హెూరెత్తించారు. ఈ కార్యక్రమంలో సిఇసి సభ్యులు పూల శ్రీనివాస్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ రంగారెడ్డి, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## ఘనంగా ఉమా త్రిలింగేశ్వర స్వామి

# కళ్యాణ మహోత్సవ వేడుకలు..

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీ బసవన్న కట్ట వీధి లో గల శ్రీ త్రిలింగేశ్వర స్వామి దేవాలయంలో ఉమా త్రిలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ దాతలు భక్తాదుల నడుమ నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణమును అంతా వివిధ పూలమాలలతో, అరటి పిల్లలతో, మామిడి ఆకులతో చేసిన అలంకరణ భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. ఆలయ ప్రధాన అర్చకులు రాఘవ, విజయ్ కుమార్ స్వామి వారి శిష్య బృందం ఆధ్వర్యంలో కళ్యాణోత్సవ వేడుకలు వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ నిర్వహించా రు. తొలుత ఉదయం గంగపూజ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, మహాన్యాస పూర్వక ఏకాదశ వార రుద్రాభిషేకాలు అర్చకులు నిర్వహించారు. తదుపరి పుష్పార్చన, కుంకుమార్చన,, మహా నైవేద్యం, మంత్రపు ష్పం, మహా మంగళ హారతి, కార్యక్రమాలు భక్తాదులు, దాతలు నడుమ గైకొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ కళ్యాణోత్సవం వేడుకలు ఆలయ కమిటీ దాతల సహాయ సహకారాలతో నిర్వహించినందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడంతో పాటు వారి పేరున ప్రత్యేకంగా పూజలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఈ కళ్యాణమ వేడుకలకు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటువంటి కళ్యాణోత్సవ వేడుకలు జరపడం వల్ల సమాజానికి మంచి జరుగుతుందని తెలిపారు. అనంతరం కళ్యాణోత్సవ వేడుకలు చూడటానికి వేలాది మంది భక్తజనం నడుమ కళ్యాణోత్సవ గడియలను నిర్వహించారు అర్చకులు. తదుపరి ఈ కళ్యాణోత్సవ వేడుకలు వచ్చిన భక్తాదుల అందరికీ దాదాపు వేల సంఖ్యలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. తదుపరి సాయంత్రం స్వామివారిని గ్రామ ఉత్సవంగా పట్టణ పురవీధులలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, దాతలు, భక్తులు పాల్గొన్నారు.



# సవితమ్మకు వెల్లువలా పెరుగుతున్న మద్దతు..

### – పార్థసారథిని కలుపుకొని పోతా..

### – మాకు ఎలాంటి విభేదాలు లేవు – సవితమ్మ

పెనుకొండ, మేజర్ న్యూస్ : పెనుకొండ పట్టణంలోని టిడిపి కార్యాలయంలో పలువురు నాయకులు, కార్యకర్తలు సవితమ్మను ఆదివారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. చంద్రబాబు నాయుడు మొదటి లిస్టులో పెనుకొండ తెలుగుదేశం జనసేన ఉమ్మడి అభ్యర్థిగా సవితమ్మను ప్రకటించడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అత్యధిక సంఖ్యలో సవితమ్మను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ మరియు జనసేన నాయకులు కొత్త నాయకత్వంలో కలిసిమెలిసి పని చేస్తామని, 2024 ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో సవితమ్మ గెలుపుకు కృషి చేస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సవితమ్మ మాట్లాడుతూ ముందుగా చంద్రబాబు నాయుడుకు, లోకేష్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లా అధ్యక్షుడు బి.కె పార్థసారథినీ సైతం కలుపుకొని పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం క్యాడర్ను అంతటినీ ఏకం చేసి ముందుకు నడుస్తానన్నారు. మాకు పార్థసారథికి వర్గ విభేదాలు లేవని అందర్నీ కలుపుకొని పోతామనీ, పెనుకొండలో ఎవరికి టికెట్ వచ్చినా కలిసి పని చేస్తానని ముందే చెప్పానని అలాగే ఇప్పుడు కూడా పార్థసారథి కలుపుకొని పనిచేస్తామన్నారు. పార్థసారథి జిల్లా అధ్యక్షులు పార్థసారథి జిల్లాలో ఉన్న నాయకులందరినీ గెలిపించే బాధ్యత తన మీద ఉంది.మా ముందున్న లక్ష్యం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చూడాలి అన్నారు.



# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలపై సమీక్ష సమావేశం

లేపాక్షి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన లేపాక్షి గ్రామంలో వెలసివున్న శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో ఆదివారం నాడు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ రమానందన్,ఆలయ కార్యనిర్వహణ అధికారి నరసింహమూర్తి ఆధ్వర్యంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహమూర్తి మాట్లాడుతూ మార్చి07 నుండి 11వ తేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. అనంతరం రమానందన్ మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి ఆలయ ఘనతను ఎత్తి చూపే విధంగా అంగరంగ వైభవంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తామన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహించబడునున్నారు. ఈ ఉత్సవాలను గతంలో ఏ విధంగా నిర్వహించే వారో ఆలయ నిర్వహణ అధికారిని, గ్రామ పెద్దలను, గ్రామస్తులను అడిగి వారి సూచనలను సలహాలను తీసుకున్నామన్నారు. అనంతరం లేపాక్షి ఆలయ ప్రాంగణం, నంది విగ్రహం వద్ద పుష్పాలంకరణ విద్యుత్ దీపాల అలంకరణను ఏర్పాట్లను అద్భుతంగా నిర్వహించాలని బెంగళూరుకు చెందిన కాంట్రాక్టర్ ను పిలిపించి వారితో ఏర్పాట్లకు సిద్ధం చేస్తున్నామన్నారు.



మహాశివరాత్రి జాగరణ నాడు సాంస్కృతిక కార్యక్రమాలు, సినీగాయకులతో ఆర్కెస్ట్రా, జబర్దస్త్ ఆర్టిస్టులతో నాటక ప్రదర్శనలను ఏర్పాటు చేయబడినది అన్నారు. అనంతరం కార్యక్రమం పై పలువురు తమ సలహాలను సూచనలు వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి గ్రామ సర్పంచ్ ఆదినారాయణ,వైస్ ఎంపీపీ అంజన్ రెడ్డి, ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు కమిటీ సభ్యులు నరసింహమూర్తి, మంజుల, శంకరప్ప, శాంతమ్మ, సాయిలీల, నాగరాజు, బిజెపి మండల అధ్యక్షుడు నరసింహమూర్తి, వైసీపీ నాయకులు మదన్మోహన్, గోపికృష్ణ, గ్రామస్తులు రామకృష్ణప్ప గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూపురంలో ప్రజాపోరు యాత్ర

హిందూపురం మేజర్ న్యూస్:-భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పోరు యాత్ర నాల్గవ రోజు హిందూపురం పట్టణంలోని చౌడేశ్వరి కాలనీ నందుగల సచివాలయం వద్ద నిర్వహించడం జరిగింది. స్థానిక మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారు ప్రధానమంత్రి అయిన ప్పటి నుండి ఇప్పటివరకు తీసుకువచ్చిన సంక్షేమ పథకాలను క్లుప్తంగా వివరించడం జరిగింది. దేశంలో 80 కోట్ల మందికి ఉచితంగా ప్రతి మనిషికి ఐదు పేజీల బియ్యం పంపిణీ చేస్తున్నారు అలాగే రాబోయే ఐదు సంవత్సరాలు కూడా ఉచితంగానే సరఫరా చేస్తారన్న విషయాన్ని తెలియజేయడం జరిగింది. ఉజ్వల పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్ తీసుకున్న వారికి 200 రూపాయల సబ్సిడీ, ప్రధానమంత్రి మాతృ వందన కార్యక్రమం ద్వారా గర్భిణీ స్త్రీలకు ఇస్తున్న 6000 రూపాయలు అంగన్వాడి సెంటర్లో ద్వారా పాలు గుడ్లు, బియ్యం, వంటి నిత్యవసర వస్తువులు ఇస్తున్న విషయాన్ని తెలియజేయడం జరిగింది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాల గురించి ప్రజలకు వివరించడం



జరిగింది. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుంటే మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి తన ఫోటో వేసుకొని స్టిక్కర్స్ సీఎం అన్న పేరు తెచ్చుకున్న విషయాన్ని కూడా తెలియజేయడం జరిగింది. కావున రాబోయే ఎన్నికల్లో దేశం కోసం రాష్ట్రం కోసం పనిచేసే పార్టీని నాయకుని ఎన్నుకోవాలని కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కూడా బిజెపి పార్టీని గెలిపించుకుంటే మరింత అభివృద్ధి మన రాష్ట్రానికి జరుగుతుందన్న విషయాన్ని వారికి తెలియజేసి రాబోయే ఎన్నికల్లో బిజెపిని గెలిపించే విధంగా ఓటు వేయాలని అభ్యర్థించడం జరిగింది. ప్రజా పోరు యాత్రలో మోడీ గారి సంక్షేమ పథకాలు మరియు పాలన నచ్చిన చౌడేశ్వరి కాలనీ కి చెందిన ఆరు కుటుంబాల వారు భారతీయ జనతా పార్టీ లో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా పోరు జిల్లా కో కన్వీనర్ కెవి చలపతి, అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ్ కుమార్, జిల్లా సంయోజక్ రమణమూర్తి, హిందూపూర్ ప్రజా పోరు కన్వీనర్ శంకర్, రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు క్రిష్టప్ప, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి నరేష్, నాగేపల్లి వార్డ్ మెంబర్ వెంకట్రామిరెడ్డి, జిల్లా సోషల్ మీడియా అశోక్, నవీన్, ఓ బి సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, విట్టల్, కె ప్రకాష్, కె హరినాథ్, చౌడప్ప, రమేష్, నగేష్, శేఖర్, రఘు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# టిడిపి, జనసేన రాష్ట్రంలో ప్రభంజనం సృష్టిస్తుంది..

**- కదిరి నియోజకవర్గంలో టీడీపీ కి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు..**

**- ప్రచార కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్..**

కదిరి, మేజర్ న్యూస్ : తెలుగుదేశం, జనసేన పార్టీలు వచ్చే ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించేలా గెలుపు ఉంటుందని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. ప్రచారపర్వం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డులో ఆదివారం రాత్రి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్, జనసేన నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహిం చారు. ప్రచార కార్యక్ర మంలో కందికుంటకు ప్రజల బ్రహ్మరథం పట్టా రు. ఇంటింటికి వెళ్లిన కందికుంట కు ఆమో దం లభించింది. మీడియాతో కందికుంట వెంకట ప్రసాద్ మాట్లా డుతూ శనివారం టిడిపి అధినేత చంద్ర బాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను కలిసి 99 మంది ఎమ్మె ల్యే అభ్యర్థులను ప్రకటించడం జరిగిందని, ఈ ప్రకటనతోనే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిలో వణుకు మొదలైం దన్నారు. చరిత్ర లో ఎన్నడూ లేని విధం గా ఎన్నికల కోడ్ రాక ముందే 94 మంది అభ్యర్థులను చంద్రబా బు నాయుడు ప్రకటించారని ఈ విషయం చరిత్రలో పోతుందని పేర్కొన్నారు. నాలుగు న్నర సంవత్స రాల క్రితం వైసిపి కి 151 మంది ఎమ్మెల్యే లను గెలిపించాలని, హామీ లను అమలు చేయ కుండా ప్రజలను మభ్య పెట్టారని విమర్శిం చారు. మద్యపాన నిషేధం చేస్తామని హామీ



ఇచ్చారని, రాష్ట్రంలో మద్యపాన నిషేధం అమలు చేసిన తర్వాతే ఓట్లు అడుగు తామని నాడు జగన్మోహన్ రెడ్డి చెప్పారని, హామీని అమలు చేసి ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. సీఎం జగన్మో హన్ రెడ్డి వై నాట్ 175 పేర్కొం టారని, అదే నినాదం తో కదిరి తో సహా రాష్ట్రంలో వైసిపి ముగి స్తామని తెలి పారు. నాలుగు రోజులుగా ప్రచార కార్యక్రమం నిర్వహి స్తుండగా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో ముద్దాయి అరెస్ట్

కదిరి, మేజర్ న్యూస్ : ఈ నెల 21 పట్టణం లోని టవర్ క్లాక్ కూడలి నందు అశ్వాక్ అతని స్నేహితుడు మహమ్మద్ షకీల్ పై హత్యయత్నం కు యత్నించారు . దీంతో భాదితుడు మహమ్మద్ షకీల్ ను మెరుగైన చికిత్స కోసం హుటా హుటిన బెంగళూరు తరలించిన విషయం విదితమే. నిందితుడు అశ్వక్ ను అరెస్ట్ చేసి నట్లు సీఐ పుల్లయ్య తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు భాదితుడు మహమ్మద్ షకీల్, అశ్వాక్ మహమ్మద్ మధ్య గల పాత కక్ష లు మనసులో పెట్టు కొని మహమ్మద్ షకీల్ ను హత్య చేయాలన్న ఉద్దేశంతో ముద్దాయి అశ్వక్ పక్కనే వున్నా ఫ్రూట్ షాప్ లో నుండి పదునైన కత్తిని తీసుకోని మహమ్మద్ షకీల్ పై దాడిచేసి గొంతుపై పొడవగా, తీవ్రరక్తగాయాలు అయి ఘటన స్థలిలో పడిపోగా, చుట్టుప్ర క్కల వారు గమనించి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలిచారు. ఈ దాడి విషయంలో మహ మ్మద్ షకీల్ తండ్రి మహమ్మద్ పిర్యాదు మేరకు పట్టణ పోలీస్ స్టేషన్ లో హత్యా యత్నం కేసు నమో దుచేసి దర్యాప్తు చేపట్టాగా ముద్దాయి అశ్వక్ ను ఆదివారం అరెస్ట్ చేసి పుట్టపర్తి కోర్ట్ నందు హాజరు పరచగా, ముద్దాయి కి కోర్ట్ 14 రోజుల రిమాండ్ విదించినట్లు సీఐ చెప్పారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

ముదుగుబ్బ, మేజర్ న్యూస్ : ముదిగుబ్బ శివారు దొరిగల్లు రహదారిలోని బైపాస్ ఫై ఓవర్ సమీ పాన ఆదివారం జరిగిన రోడ్డు ప్రమా దంలో నాగల గుబ్బ లకు చెందిన తండ్రి కొడుకులు తీవ్రగాయాల పాలయ్యా రు. ముదిగుబ్బ పట్టణ సిఐ యతీంద్ర తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నాగుల



గుబ్బలకు చెందిన దేగల నరసింహులు, అతని తండ్రి నరసిం హులు దొరిగల్లు సమీపానగల బోడెన్న కొట్టాల వద్ద గల తోటలో వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్నారని, ఆది వారం సొంత పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంలో ముది గుబ్బకు వస్తున్న సమయంలో లారీని ఢీకొనడంతో తీవ్ర గాయాల పాలయ్యా రన్నారు. బాధితులను చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన సమాచారం అందు కున్న సీఐ యతేంద్ర, సిబ్బంది ఇస్మాయిల్, నరసింహులు తో కలిసి సంఘటనా చాలానికి చేరుకొని బాధితులను 108 వాహనంలో తరలిం చారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## దళిత, గిరిజనులకు సంక్షేమ పథకాలు దూరం చేసిన వైసిపి ప్రభుత్వంపై తిరుగుబాటు చేద్దాం

**- దళిత సైన్యం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: దళిత, గిరిజనులను మోసగిస్తూ సీఎం జగన్ ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీలకు 28 రకాల స్కీమ్ లను రద్దుచేసి , కార్పొరేషన్ల ద్వారా అందాల్సిన సంక్షేమ పథకాలను అందకుండచేస్తున్న ప్రభుత్వంపై తిరుగు బాటు చేద్దామని దళిత సైన్యం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెం ట్,ఎ పి ముత్యాలు ఆదివారం ఒక ప్రకటనలో దళిత, గిరిజనులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏపీ ముత్యాలు మాట్లాడు తూ 2019లో ఏర్పడిన వై.యస్.ఆర్.కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ లకు ఉన్న 28 పథకాలను రద్దు చేసి ఎస్సీ ఎస్టీ యువతకోసం ఉద్దేశించిన స్వయం



ఉపాధి పథకాలు ఎత్తివేసిందనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. పలు పథకాల ద్వారా ఎస్సీ ,ఎస్టీ లకు ప్రయోజనం కల్పిస్తున్న ఎస్సీ కార్పొరేషన్ కు ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వకుండా మొండిచేయి చూపించిన జగన్ రెడ్డి ప్రభుత్వం నవరత్నాలం టూ ఉన్న పథకాలను ఊడగుట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.పోని కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులనైనా ఖర్చు చేస్తుందా అంటే ఆ నిధులను కూడా దారి మళ్ళించిన ప్రభుత్వం తన సొంత పథకాలను వినియోగిస్తుందన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ ల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వుందన్న భావన కలుగుతుందన్నారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి 2019 నుంచి ఇప్పటి వరకు ఎస్సీ ఎస్టీ ల సంక్షేమం కోసం దాదాపు రూ. 9905 కోట్ల రూపాయలు విడుదల చేసిందని, అయితే ఆయా శాఖలకు సంబంధించిన ఏ అవసరాల కోసం ఆ నిధులు విడుదల చేశారో వాటికి కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను దారి మళ్ళించి, నవరత్నాలకు ఖర్చు చేస్తోందని విమర్శించారు.కార్పొరేషను వై.యస్. ప్రభుత్వం రద్దు చేసి మూడు ముక్కలాట ఆడి దళిత ,గిరిజనుల మధ్య తారతమ్యం నెలకొల్పి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ లక్ష్యాన్ని చట్టాన్ని మీరు వచ్చిన వైసీపీ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

## షబ్ ఏ బరాత్ వేడుకల్లో పాల్గొన్న నగర మేయర్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్, : ముస్లింల ప్రత్యేక పండుగ షబ్ ఏ బరాత్ వేడుకల్లో నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం పాల్గొన్నారు. నగరంలోని సప్తగిరి సర్కిల్లో ఉన్న ఈద్గా మసీదులో ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం నగరంలోని హౌసింగ్ బోర్డు లో ఉన్న సమాధుల వద్ద పూర్వీకుల కోసం ప్రత్యేక దువా ను ఆచరించారు. ఈ పండుగ విశిష్టతను గురించి మౌలానాలు వివరిస్తూ రంజాన్ ముందు నిర్వహించే ప్రత్యేక రాత్రి సమయాన్ని షబ్ ఏ బరాత్ గా నిర్వహించడం జరుగుతుందన్నారు. రాత్రి నుంచి తెల్లవారుజామున వరకు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఉదయం ఫజర్ నమాజు తర్వాత ప్రార్థనలు ముగిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ ప్రార్ధనలు నిర్వహించి అల్లా కృపను ప్రతి ఒక్కరూ పొందాలని కోరారు.

# కాపులకు అన్యాయం జరిగితే పెర్నినాని ఎందుకు నోరు మెదుప లేదు

## – టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్

**మడకశిర మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఉంటున్న కాపు సామాజిక వర్గంపైఎదుర్కొంటున్న భాధ్యతాయుతమైన పదవిలో ఉంటున్న పేర్ని నాని అమర్నాథ్ ఎందుకు నోరు మెదపడం లేదనిమాజీ ఎమ్మెల్యే ఈరన్న తనయుడు ప్రస్తుత టిడిపి అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ మండిప డ్డారు. ఆదివారం పట్టణంలోని రోడ్లు భవనాల అతిథి గృహం ఆవరణంలో ఉమ్మడి పార్టీ కూటమిల నేతలతో కూడి ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఐదు కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్ష టిడిపి జనసేన పొత్తుఅని ఆయన పేర్కొన్నారు.ఈ కూటమితో రాష్ట్రంలో పాలన సాగిస్తున్న అరాచక ప్రభుత్వాన్ని తరిమికొట్టి రామ రాజ్యాన్ని స్థాపన కోసం జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలోకూటమి ఏర్పడిందని తద్వారా సుస్థిర సుభిక్ష పాలన అందించబోనున్నాయని ఆయన తెలిపారు.ఈ నేపథ్యంలోనే తొలి విడతగా 99 ఎమ్మెల్యేల అభ్యర్థుల ఉమ్మడి జాబితా విడుదలచేయగా, ఇందులో 94టీడీపి, 5జనసేన అభ్యర్థుల కూటమితో వై నాట్ 175 అన్న జగన్ మోహన్ రెడ్డి ఈ జాబితాను చూసి జగన్ తాడేపల్లి ప్యాలెస్ కపించిందన్నారు. 63పోస్ట్ గ్రాడ్యుయేట్స్, ముగ్గురు డాక్టర్లు, ఒక ఐఏఎస్ అధికారితో అందరూ ఉన్నత విద్య చదివిన వారే కచ్చితంగా గెలిచే అభ్యర్థులకే సీటు కేటాయించిన ఘనత ఉమ్మడి కుటమికి దక్కుతుందన్నారు.



కాపు రిజర్వేషన్ క్యాన్సిల్ చేసినప్పుడు అంబటి రాంబాబు, పేర్ని నాని ఎక్కడికి వెళ్లారు గాడిదలు కాస్తున్నారా వ్యంగ్యాస్త్రాలు సందించారు.స్వాతంత్ర కాలం నుండి రాజంపేట కాపులకు ఇచ్చారన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వచ్చాక మిథున్ రెడ్డికి కేటాయిస్తే వీళ్ళందరూ ఎందుకు ప్రశ్నించలేదు ఈ జాబితాలో దళితులకు అత్యధిక ప్రాధాన్యత కల్పించి సామాజిక న్యాయం కల్పించారని పేర్కొన్నారు. పొత్తుపై అవాక్కులు చవాక్కులు పేలుస్తున్నారని కోటి 3 లక్షల 33 వేల ప్రజాభిప్రాయ సేకరణ మేరకే అభ్యర్థులను ఉమ్మడి అదిష్టానాలుఖరారు చేసారని చెప్పారు.ఈ కార్యక్రమం లో జనసేన అధ్యక్షుడు శివాజీ, మాజీ ఎంపీపీ అశ్వతమప్ప, మాజీ మండల్ కన్వీనర్ రామాంజనేయులు, తాలూకా రైతు సంఘం అధ్యక్షులు రాజ్ గోపాల్, కృష్టప్ప, నాయకులు పాల్గొన్నారు.

# శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు



అమడగూరు, మేజర్ న్యూస్: మండలం పరిధిలోని గాజులపల్లి గ్రామం కూడలి వద్ద ఉన్న శ్రీ మాతృ శ్రీ వృద్ధాశ్రమం లో ఓడిసి గ్రామస్తులు నిజాంవలి (టైలర్) 52వ పుట్టినరోజు వేడుకలు ఆదివారం శ్రీ మాతృ శ్రీ వృద్ధాశ్రమంలో వృద్ధుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. తొలుత కేక్ కట్ చేసి, పుట్టినరోజు వేడుకలు అత్యంత ఘనం గా జరుపుకు న్నారు. అనంతరం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. నిజాం వలి పుట్టిన రోజు సందర్భం గా టైలర్ షాపు దగ్గర ఉంచిన హుండీ ద్వారా ఒక సంవత్సరం నుంచి పోగేసిన డబ్బు మొత్తాన్ని ఆశ్రమంలో వృద్ధుల సమక్షంలో హుండీని పగలగొట్టి హుండీలో ఉన్న రూ. 10 వేలు వృద్ధాశ్రమా నికి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా నిజాంవలి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమ జన్మదిన సందర్భంగా ఇకనుంచి హుండీలో వేసిన డబ్బులను ఆశ్రమానికి అందజేస్తానన్నారు. రాబోయే రోజులలో కూడా ఇలాగే ఆశ్రమానికి నా వంతు సహాయ సహకారాలు అందజే స్తానని ఆయన తెలిపా రు. ఆశ్రమ నిర్వహకురాలు అరుణజ్యోతి మాట్లాడుతూ పుట్టిన రోజు జరుపుకుంటున్న నిజాంవలికి వృద్ధుల తరఫున జన్మదిన శు భాకాంక్షలు తెలి పారు. వృద్ధాశ్రమం ఏర్పడినప్పటి నుంచి నిజాంవలి గారు వృద్ధుల సంక్షేమం కోసం గతంలో కూడా సహాయ సహకారాలు అందించారని ఆయనకు శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం తరఫున ఆశ్రమ నిర్వాహకు రాలు అరుణ జ్యోతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో నిజాంవలి కుటుంబ సభ్యులు, వృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

# గుండుమల తిప్పేస్వామిని టీడీపీ నుండి బహిష్కరించాలి

## – ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: టీడీపి మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ సునీల్ కుమార్ ను ఆ పార్టీ అధినేత ప్రకటించడంతో శనివారం సునీల్ కుమార్ తన తండ్రి మాజీ ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న తో కలసి మడకశిరలోని టిడిపి నాయకుడు గుండుమల తిప్పేస్వామి సహకారం కోరడానికి గుండుమల తిప్పేస్వామి ఇంటికి వెళ్లారు. ఆ సందర్భంలో డాక్టర్ సునీల్ కుమార్ ని , మాజీ ఎమ్మెల్యే ఈరన్నని గుండుమల తిప్పేస్వామి, అతని అనుచరులు నానా దుర్భాషలాడుతూ ఇంటి ఆవరణలోకి కూడా రాకుండా తన అనుచరులతో చెప్పులు విసిరేయించి డాక్టర్ సునీల్ , ఈరన్నలను తీవ్రంగా అవమానించారని, గుండుమల తిప్పేస్వామి టిడిపి నుంచి బహిష్కరించాలని ఎం ఈ ఎఫ్ జాతీయ ఆదరణ ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. డాక్టర్ సునీల్ , మాజీ ఎమ్మెల్యే ఈరన్న మాదిగలు కాబట్టే అంటరానివారనే ఉద్దేశంతో చిన్న చూపుతో తీవ్రంగా అవమానించారని, వెంటనే గుండుమల తిప్పేస్వామి పైన, ఆయన అనుచరులపైన వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ నమోదు చేయాలన్నారు. ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గంలో యాదవ కులానికి చెందిన గుండుమల తిప్పేస్వామి తన పెత్తందారితనాన్ని చూపించాలనుకోవడం సిగ్గుచేటన్నారు. మడకశిర నియోజవర్గంలో 65 వేలు ఓట్లు కలిగిన మాదిగల ప్రతినిధులను తీవ్రంగా అవమానించిన గుండుమల స్వామికి రాబోయే రోజుల్లో రాజకీయ భవిష్యత్తు లేకుండా చేస్తామని బండారు శంకర్ హెచ్చరించారు.

## 27న ముదిగుబ్బలో నిర్వహించే

# ఏఐవైఎఫ్ జిల్లా సదస్సు జయప్రదం చేయండి

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ప్రస్తుత సమాజంలో నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమ స్యల పరిష్కారం, ఉపాధి కల్పన తదితర అంశాలపై ముదుగు బ్బలో 27న నిర్వ హించే ఏఐవైఎఫ్ జిల్లా స్థాయి సదస్సుకు పెద్ద ఎత్తున యువత తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లు కొల్లాయప్ప కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడు తున్న విధానాల కారణంగా దేశంలో నానాటికి నిరుద్యోగుల సంఖ్య పెరిగిపో తోం దని. అలాగే నూతన పరిశ్రమలు విరివిగా ఏర్పాటు చేయకపో వడం స్వయం ఉపాధి శిక్షణా కార్యక్రమాలు చేపట్టకపోవడంతో నిరుద్యోగులు ఇబ్బం దులు పడుతున్నా రన్నారు. నిరుద్యో గులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం పై చర్చించడం జరుగు తుందన్నారు. వాయిస్ ఆఫ్ ఇండియా యూత్ మేనిఫెస్టో కార్యక్రమం లో భాగంగా ప్రతి జిల్లాలోనూ ఈ కార్య క్రమాలు చేపడుతు న్నామని అందులో భాగంగానే మండల కేంద్రమైన ముదుగుబ్బ లో జిల్లా స్థాయి సదస్సు



నిర్వహిస్తు న్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ శాఖలలో ఖాళీల భర్తీ, విరివిగా పరిశ్రమలు ఏర్పాటు ద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం, యువత ఆసక్తి కలిగిన రంగాలలో వారికి ఉపాధి కల్పించేలా నైపుణ్యం పెంపొందిం చేలా శిక్షణ ద్వారా ఉపాధి కల్పించడం, స్థానిక పరిశ్రమలలో స్థానిక యువతకు ప్రాధాన్యత ఇవ్వడం పైన చర్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య, సిపిఐ సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి లెనిన్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్ తదితరులు పాల్గొన్న నున్నట్లు తెలిపారు.

# ఐఈఐ కార్యాలయానికి సొంత భవనం కేటాయించాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:ది ఇన్స్టిట్యూషన్ అఫ్ ఇంజనీర్స్ ఇండియా ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ సెంటర్ ఏడవ కమిటీ సమావేశం ఆదివారం స్థానిక ఐఈఐ కార్యాలయంలో జెఎన్ టి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జివిఆర్ శ్రీనివాసరావు, రిజిస్ట్రార్. డాక్టర్ సి. శశిధర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జరగబోయే కార్యక్రమాలు గురించి, ఐఈఐ స్థానిక కేంద్రానికి ఒక స్వంత భవనం జెఎన్ టి యూనివర్సిటీ క్యాంపస్ లో కల్పించాలని ఐఈఐ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ సెంటర్ చైర్మన్ డాక్టర్. సి. వి. శ్రీరామ్, గౌరవ కార్యదర్శి డాక్టర్. ఎం. ఎల్. ఎస్ .దేవ కుమార్, స్థానిక కేంద్రం చైర్ పర్సన్ డాక్టర్ . సి. శోభ బిందు, గౌరవ కార్యదర్శి డాక్టర్. ఎం. రామ కృష్ణ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్య సభ్యులుగా స్టేట్ సెంటర్ .కమిటీ సభ్యులు డాక్టర్ పి రవీంద్ర బాబు ,డాక్టర్ కె ఎం ఎస్ ప్రకాష్ రావు, డాక్టర్ ఎం బాబు రావు ,డాక్టర్ వి ఆదినారాయణ రెడ్డి, వినీల శ్రీ, అనిల్ కుమార్ , స్థానిక కమిటీ సభ్యులు డాక్టర్ బి దిలీప్ కుమార్ ,జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ వి సత్యనారాయణ , కెమికల్ డిపార్ట్మెంట్ లో సెమినార్ , గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ లో ఐఈఐ సభ్యత్వం డ్రైవ్ కు సభ్యులందరు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీ గెలుపు తథ్యం..

## – కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



నల్లమాడ, మేజర్ న్యూస్ : రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ రావడం ఖాయమని, టీడిపి ప్రభుత్వంలో అందరికీ న్యాయం చేస్తామని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. పల్లె రఘునాథ్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అనంతరం గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. నల్లమడ మండలం లోని చారుపల్లి పంచాయతీ రెడ్డివారి పల్లికి చెందిన ఐదు కుటుంబాలు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీలో చేరారు. వైసిపి నాయకుల నియంతృత్వ ధోరణి నచ్చక పల్లె రఘునాథ్ రెడ్డి మీద నమ్మ కంతో వారు వైసీపీని వీడు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు తెలియ జేశారు. ఈ సందర్భం గా పల్లె మాట్లాడు తూ తన మీద నమ్మకంతో పార్టీలో చేరినందుకు కృతజ్ఞతలు తెలియజే స్తూ కొత్త పాత తేడా లేకుండా అందరూ ఒక కుటుంబంలో కష్టపడి పనిచేసే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని కష్టప డిన వారికి పార్టీలో తప్పక ప్రాధాన్యత ఉంటుందని తెలియ జేశారు. ఈ కార్యక్ర మంలో మండల తెలు గుదేశం పార్టీ నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి మేనిఫెస్టోను

# ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : టిడిపి మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి వచ్చే వచ్చే ఎన్నికల్లో రాప్తాడు నియోజకవర్గం నుంచి పరిటాల సునీతను అఖండ మెజార్టీతో గెలిపించి, రాష్ట్రంలోనూ పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేయాలని టిడిపి ఆత్మకూరు మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఆదివారం ఆత్మకూరు మండలం ముట్టాల గ్రామంలో పోలింగ్ బూత్ 18,19 కుటుంబ సాధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బోయ శ్రీనివాసులు మాట్లాడుతూ కుటుంబ సాధికార సారథులకు ఇచ్చిన ఓటర్లను లోకల్, నాన్ లోకల్ అనే వాటిని పూర్తిగా గమనించాలన్నారు. తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను గ్రామాల్లో టిడిపి నాయకులు కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు క్లస్టర్ ఇంచార్జి బి వెంకటనారాయణ, మాజీ కన్వీనర్ లింగన్న, సూర్యనారాయణ, శ్రీనివాసులు రెడ్డి, తిమ్మ రాయుడు,అక్కులప్ప, వేణు గంటి నర్సింలు ,ఒంటెల అహ్మద్ వలి, నాగభూషణం, రమేష్ ,ముత్యాలప్ప రవి సురేష్ అజయ్ ,సుధాకర్ రెడ్డి ,నారాయణస్వామి, రామాంజి ,ధనంజి సత్తిరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.



# పాత్రికేయులపై దాడులు చేయడమంటే భావ ప్రకటన స్వేచ్ఛను హరించడమే

## – చర్చ వేదికలో వక్తలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: వాస్తవాలను వెలుగులోకి తెస్తున్న పాత్రికేయులపై దాడులు చేయడం అంటే బావ ప్రకటన స్వేచ్ఛపై దాడి చేసినట్లేనని వక్తలు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఫర్ ది సొసైటీ వ్యవస్థాపకులు పోతుల రాధాకృష్ణ ఆధ్వర్యంలో "అక్షరం కలం పై దాడి ప్రమాదంలో ప్రజాస్వామ్యం" ఆదివారం చర్చా వేదిక నిర్వహించారు. ఈ చర్చా వేదికలో రాజకీయ, ప్రజా, కుల , విద్యార్థి ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోతుల రాధాకృష్ణ మాట్లాడుతూ రాప్తాడు సిద్ధం సభలో ఏబీఎన్ ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణ పై దాడి మానవత్వం మంట కలిసేలా ఉందన్నారు. శ్రీకృష్ణకు రాజకీయ పార్టీలకు ఏమైనా సంబంధం ఉందా అని ప్రశ్నించారు. ఇదేనా ప్రజాస్వామ్యం అంటే అని ప్రశ్నించారు. శ్రీకృష్ణ ని సమాజం తలదించుకునేలా చితక బాధడం ప్రతి ఒక్కరిని కలిచి వేస్తుందన్నారు. కరోనా సమయంలో మాస్కులు లేవని అడిగినందుకు డాక్టర్ సుధాకర్ పై కేసులు పెట్టి పిచ్చోడు అని చెప్పి చంపేశారని, ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకించిన ఉద్యోగి నాగభూషణం ఉద్యోగం నుంచి తొలగించారని విమర్శిం చారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కూని అవుతుందని, నియంతృత్వ పాలన సాగుతోందని, ప్రశ్నించే గొంతు నొక్కడమే లక్ష్యంగా వైసిపి ప్రభుత్వం పనిగా పెట్టుకొందని విమర్శించారు. దీన్ని ప్రతి ఒక్కరు ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ చర్చా వేదికలు ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, ఎం ఈ ఎఫ్ జాతి అదనపు కార్యదర్శి శంకర్, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయుఫ్, ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి, జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ నాయకులు నాగేంద్ర, ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షులు చంద్రమోహన్, బీసీ ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పుట్ట శ్రీధర్, ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు బండి నాగరాజు, విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆవినకుంటలో వైస్సార్సీపీ సమన్వయకర్త పర్యటన

రొళ్ల, మేజర్ న్యూస్ : మడకశిర నియోజకవర్గం వైస్సార్సీపీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలకప్ప ఆదివారం సాయంత్రం రొళ్ల మండలం ఆవినకుంట గ్రామం లో నాయకులు, కార్యకర్తలతో కలిసి సుడిగాలి పర్యటన చేశారు. గ్రామంలో గడపగడపకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి వేయించి తనతో పాటు మన హిందూపురం పార్లమెంటు అభ్యర్థి శాంతమ్మ ను గెలిపించాలని సమన్వయకర్త చేతులు జోడించి కోరారు.ఆయన వెంట రొళ్ల వైస్సార్సీపీ వైస్ ఎంపీపీ నాగరాజు, స్థానిక సర్పంచ్ రామలక్ష్మమ్మ తనయుడు ప్రసన్న కుమార్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించాం

## – వైసీపీని గెలిపించండి ప్రజలకు ఎమ్మెల్యే విజ్ఞప్తి..
## – ఎమ్మెల్యే దుద్దిగుంట శ్రీధర్ రెడ్డి



నల్లమాడ, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాలు పథకాలు ప్రతి కుటుంబానికి అందించామని, అందరి సంక్షేమమే ముఖ్య మంత్రి చేయమని మరోసారి వైఎస్ఆర్సిపిని గెలిపించి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చేసుకుందామని పుట్టప ర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఆది వారం మండలం లోని పులగంపల్లి సచివాలయం పరిధి లోని కాయల వాండ్ల పల్లి, బొగ్గిటివారిపల్లి, బొగ్గిటివారిపల్లి కాలనీ, వెంకటరెడ్డిపల్లి గ్రామాల్లో పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న ప్రభు త్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. గడప గడపకు మన ప్రభు త్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటివద్ద హారతులు, పూలమాలలతో ఎమ్మెల్యేకు స్వాగ తం పలికారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు స్థానిక ప్రజాప్రతి నిధులు, వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు